# కర్నూలు | నంద్యాల వార్త

15 అక్టోబరు, 2022 శనివారం పేజీలు 4


## శిశువు దొరికాడు.. సంబంధికులు ఉంటే తీసుకెళ్లండి..!

ఏదైన వస్తువు పోగొట్టుకు పోతేనే మనసు ఎంతో భారంగా ఏదోలా ఉంటుంది.. అలాంటి తొమ్మిది నెలలు మోసి రక్తం పంచుకు పుట్టిన బిడ్డని.. అర్ధరాత్రి వదిలేయడానికి మనసు ఎలా వచ్చిందో మరి..! వారు ఎంత కాఠిన్యం ఉంటే వదిలేస్తారో.. తలచుకుంటేనే మనసు తరుక్కుపోతుంది.



**కర్నూలు, అక్టోబరు 14, ప్రభాతవార్త బ్యూరో :** నగరంలోని ఏపి టూరిజం కార్యాలయం వద్ద మూడు నెలలుగా మగ శిశు వును ఎవరో గుర్తుతెలియని వారు వదిలేశారు. శిశువు అరుపులు గమనించిన స్థానికులు టుటౌన్ పోలీసులకు సమాచారం అందిం చారు. అక్కడికి చేరుకున్న పోలీసులు ఆ శిశువును స్వాధీనం చేసుకుని ఓల్డేజ్ హోంలో అప్పజెప్పారు. ఈశిశువుకు సంబంధించి ఒకవేళ ఎవరైనా సంబంధికులు ఉంటే సరైన ఆధా రాలతో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ లేదా స్త్రీ శిశు సంక్షేమ అధికారులతో కలిసొచ్చి తీసుకెళ్లవ చ్చని స్త్రీశిశుసంక్షేమ శాఖ అధికారిణి శుక్రవా రం తెలిపింది. దొరికిన ఈ బిడ్డకు రఘు అని నామకరణం చేశారు. ఎవరు రానియెడల 30రోజుల తర్వాత చైల్డ్ వెల్ఫేర్ కమిటీ తీర్మాణం ద్వార అనాధ శిశువుగా నిర్దారించి చట్టప్రకారం దత్తత కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న దంపతులకు సీనియార్టీ ప్రకారం సిఏఆర్ఏ ద్వార అనాధ బిడ్డను అందిస్తామని తెలిపారు.

## కర్నూలు కార్పొరేషన్‌లో.. దళారులదే రాజ్యం..!

- రాజకీయ పలుకుబడితో ఇష్టారాజ్యం
- దళారులు చెప్పే పనులు తప్ప.. ప్రజల పనులు ఏవీ పరిష్కారం కావు..!

**కర్నూలు, ప్రభాతవార్త బ్యూరో :**

**కర్నూలు కార్పొరేషన్‌లో దళారులే రాజ్యం ఏలుతున్నారు. రాజకీయ పలుకుబడితో తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రతి పనికి ఒక రేటు కట్టి వసూలు చేసుకుంటూ తిలాపాపం తలా పిడికెడు పంచుకుంటున్నారు. అప్రూవల్ లేకుండ ఇండ్లు కట్టుకున్నా.. రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినా.. ప్రభుత్వ పోరంబోకు స్థలాలు ఆక్రమించి కట్టడాలు కట్టినా.. కార్పొరేషన్‌కు సంబంధించిన నీళ్లపైపులను అమ్ముకున్నా.. పర్యవేక్షించి చర్యలు తీసుకోవాల్సిన అధికార సిబ్బంది ఊరుకుంటున్నారు. ఎందుకు పట్టించుకోరని ఎవరైనా నిలదీస్తే పలానా రాజకీయ అనుచరుడు చెప్పాడని మేము ఏమీ చేయలేమని ఆఫ్ ది రికార్డుగా చెబుతారు.**



ఈ మధ్యన రజకులు కార్పొరేషన్ ఆవరణలోకి గాడిదలను తీసుకొచ్చి నిరసన తెలిపారు. ఇలా కర్నూలు కార్పొరేషన్‌లో రాజకీయ నాయకుల అనుచరులు, దళారులు చెప్పే పనులు తప్ప, ప్రజల పనులు ఏవీ పరిష్కారం కావు.. దళారుల ప్రమేయం లేని ప్రజా సమస్యలు కార్పొరేషన్ అధికారులకు పట్టవు.. సామాన్య, పేద, మధ్య తరగతి జనం సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందే.. కాళ్లు అరిగేలా తిరిగినా కూడా వారి సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అపరిష్కరిత సమస్యలు పరిష్కారం కావాలంటే ఆ మధ్య దళారిని పట్టుకోవాల్సిందే. ఆ దళారితో మాట్లాడుకుంటే పని అయిపోతుంది. దళారి లేకుండ ఏ పని కూడ జరగదు. కాబట్టి ప్రజలు విధిలేక సమస్యల పరిష్కారం కోసం అధికారుల దగ్గరకు కాకుండ దళారిలను ఆశ్రయిస్తుంటారు. జనన మరణ సర్టిఫికేట్ల కోసమైతే ఒక రేటు పెట్టి వసూలు చేస్తున్నట్లు కార్పొరేషన్‌లో కోడై కూస్తుంది. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి రహిత పాలన అందిస్తున్నామని, ఎవరైనా అవినీతికి పాల్పడితే ఏసిబి యాప్‌లో ఫిర్యాదు చేయాలని చెబుతుంటే కర్నూలు కార్పొరేషన్‌లో రాజకీయ నాయకుల అనుచరుల పెత్తనం దళారిల అవినీతిని ఒక క్రమ పద్ధతిలో అమలు చేస్తున్నారు. పారిశుద్ద్య పనులు అస్తవ్యస్థం..ఎవరు ఎక్కడ పనిచేస్తున్నారో..ఎవరి బదులు ఎవరు పనిలో ఉంటున్నారో.. ఎంతచిత్తశుద్దితో చేస్తున్నారో..కెంఎసికే ఎరుక..ఈ అవినీతి రాజ్యంలో టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్, జనన, మరణాలు, హెల్త్, వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ, ఇంజనీరింగ్ విభాగాలు ఇలా అందరూ మునిగి తేలుతున్నారు.



## సంక్షేమ ఫలాలు అందించడమే.. ప్రభుత్వ లక్ష్యం

**సంక్షేమ పథకాలు వివరిస్తూ గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం**

**బనగానపల్లె, అక్టోబర్14, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం ఇల్లూరుకొత్తపేట గ్రామంలో శు క్రవారం రెండోరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అలాగే ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ముందుకుసాగారు. గ్రామ సర్పంచ్ గోరంట్ల వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఘనస్వాగతం పలకగా హారుతులు పట్టి మహిళలు సాదారంగా ఆహ్వానించారు. ఇంటింటికి వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మూడు సంవత్సరాల కాలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయంటూ ప్రజలను అడిగి స్వయంగా తెలుసుకోవడమే కాకుండా ప్రజా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన పేదలు ఎవరైనా ఉంటే వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేటట్లు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో 3648కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించి ప్రజల కష్టాలను స్వయంగా చూసిన వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన అన్నారు. ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలు దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి వెళ్లాలని మహాసంకల్పంతో గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి వలంటీర్ల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటకు తీసుకువచ్చిన జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన అన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఘనవిజయం అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, కాటసాని రామకృష్ణారెడ్డి, సురేంద్రబాబు, కాపులపల్లె వెంకటేశ్వర్లు, తోకల నారాయణ, కర్రెద్దుల వెంకటసుబ్బారెడ్డి, సుధాకర్, రఘురాముడు, లక్ష్మన్న, బాషా, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## పాదయాత్రకు పకడ్బందీగా.. బందోబస్తు ఏర్పాట్లు..!

**హాలహర్వి, అక్టోబరు 14, ప్రభాతవార్త :** ఆంధ్ర, కర్ణాటక సరిహద్దులో హాలహర్వి మండలంలోని ఈ నెల 18న రాహుల్‌గాంధీ జోడోయాత్రలో భాగంగా ఏఆర్ అడిషనల్ ఎస్పీ నాగబాబు శుక్రవారం రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ నాగబాబు మాట్లాడుతూ 18న ఉదయం 6.30గంటల నుండి 10.30గంటల వరకు రాహుల్‌గాంధీ జోడోయాత్ర కొనసాగుతుందని ముందుగా క్షత్రగుడి శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని క్షత్రగుడి ఆంజనేయస్వామి చెక్‌పోస్టు నుండి జోడో పాదయాత్ర కొనసాగుతుందన్నారు. కావున ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐబిఎం భార్గవ్, ఇంటెలిజెన్స్ సిఐ వెంకట్రామి రెడ్డి, ఎస్‌బిడిఎస్‌పి వెంకటాద్రి, ఎస్‌బి సిఐ లక్ష్మయ్య, ఐఎస్‌డబ్ల్యు, డిఎస్పీ కృపాకర్, డిఎస్పీ వినోద్‌కుమార్, సిఆర్‌పిఎఫ్ కమాండెంట్, ఆలూరు సిఐ ఈశ్వరయ్య, హాలహర్వి ఎస్‌ఐ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి..

**పారిశుద్ధ్యం, డైట్, సెక్యూరిటీ తదితర అన్ని ఏజెన్సీలు సక్రమంగా పని చేయాలి : జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు**




**కర్నూలు క్రైమ్, అక్టోబర్, 14, ప్రభాతవార్త :** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని అలాగే పారిశుద్ధ్యం డైట్ సెక్యూరిటీ తదితర అన్ని ఏజెన్సీలు రోగులకు ఇబ్బంది కలగకుండా సక్రమంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి హాఫీజ్ ఖాన్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి డిప్యూటీ సూపరిడెంట్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి మూడు రాష్ట్రాల నుంచి రోగులు వస్తుంటారని ప్రభుత్వం కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రి నుండి ప్రజలకు మరింత మెరుగైనసేవలు అందిచాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వైద్యాధికారులు సిబ్బంది ప్రజా ప్రతినిధుల సహకారంతో ఆసుపత్రి అభివృద్ధి కి కృషి చేద్దామన్నారు. పారిశుద్ధ్యం డైట్ సెక్యూరిటీ తదితర ఏజెన్సీల పని తీరుపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. రోగులకు ఇబ్బంది కలగకుండా పారిశుద్ధ్యం డైట్ సెక్యూరిటీ తదితర అన్ని ఏజెన్సీలు సక్రమంగా పని చేయాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా అజెండా సమగ్రంగా రూపొందించాలని కలెక్టర్ సూపరింటెండెంట్ డాక్టర్ పరేంద్రనాథ్ రెడ్డి ని ఆదేశించారు. డాక్టర్లు జనరిక్ మెడిసిన్స్ రాయాలి. సమావేశంలో ప్రధానంగా రోగులకు జనరిక్ మెడిసిన్స్ అందించడం పై కలెక్టర్ ఎమ్మెల్యేలు చర్చించారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రి లోపల ఉన్న జీవన్‌దార జనరిక్ ఔట్ లెట్స్‌లో జనరిక్ మెడిసిన్స్ పెడుతున్నారా లేక బ్రాండెడ్ మెడిసిన్స్ పెడుతున్నారా అని ప్రశ్నించారు. కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యవైద్యం అంశాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మందులు బయట రాయడం వల్ల వేల రూపాయలు ఖర్చు అవుతోందని పేద ప్రజలు చెప్తున్నారని తెలిపారు. .ఈ సమావేశంలో సిఎస్ఆర్ఎమ్‌వో డాక్టర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ధరల స్థిరీకరణకు ప్రత్యేక ఫ్యాకేజీ ఎక్కడ..?

**-ముంపు బాధితులకు తక్షణ సహాయం చేయాలి : మాజీ ఎమ్మెల్యే బీవీ**

**గోనెగండ్ల అక్టోబరు 14 ప్రభాతవార్త :** రైతులు పండించిన పంటలకు సరైన ధర ఇచ్చేందుకు సీఎం జగన్ ఏర్పాటు చేస్తానన్న ధరల స్థిరీకరణకు ప్రత్యేక ఫ్యాకేజి ఎక్కడ అని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం జీడీపీ బ్యాక్ వాటర్‌లో పంటలు మునిగిన రైతులకు ఆయన పరామర్శించారు. ఐరన్‌బండ, ఎన్నెకండ్ల, పుట్టపాశం గ్రామాల్లో నీట మునిగిన పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రాజ్యాం మాది అని రైతులకు కష్టాలు రాకుండా చూస్తామన్నా సీఎం నా ప్రశ్నకు సమాదానం చెప్పాలన్నారు. ఈ ప్రభుత్వంలో రైతులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఉల్లి, మిరప, వేరుశనగ పంటలకు గిట్టుబాటు ధరలేదన్నారు. ధర కల్పిం చేందుకు గాను ఎన్నికల సమయంలో రైతులకు ధరల స్థిరీకరణ కోసం రూ.3600 కోట్ల కేటాయిస్తామని చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు. రైతులను రోడ్డు పాలు చేసిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. జీడీపీ బ్యాక్ వాటర్ కారణంగా పలు గ్రామాల రైతులు తమ పంటలను పొగొట్టుకోవాల్సి వచ్చిందన్నారు. అకాల వర్షాల కారణంగా రైతులు సాగు చేసుకున్న పత్తి, వేరుశనగ, ఉల్లి, మొక్కజోన్న పంటలు నీట మునిగి పోయాయని అన్నారు. కావున ప్రభుత్వం జీడీపీ ముంపు బాధితులను ఆదుకోవాలని కోరారు. మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, తిరుపతయ్య నాయుడు, ఐరన్‌బండ భాషా, కులుమాల రాముడు, అడ్వకేట్స్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, లింగందిన్నె అయ్యన్న, ఎర్రబాడు శ్రీను, రామేష్‌నాయుడు, ఎస్ ఎన్ మాబువలి, మిన్నల్లా, ప్రభాకర్, ఐరన్‌బండ అల్లబకాష్, ఎన్నెకండ్ల భగవత్‌రెడ్డి, రైతులు నాగరాజు, లక్ష్మన్న, భాషా, శ్రీను, రామాంజినేయులు, తదితరలు పాల్గొన్నారు.



## 10 రెడియల్ క్రస్ట్‌గేట్లతో కృష్ణమ్మ పరవళ్లు..



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్14, ప్రభాతవార్త :** శ్రీశైలం రిజర్వయర్‌కు మరింత వరద ప్రవాహం అత్యదిక క్యూసేక్కుల నీరు వచ్చిచేరడంతో జలశయం ఇంజనీర్లు అప్రమత్తమై దిగువ సాగర్‌కు 10 రెడియల్ క్రస్ట్‌గేట్లను 15 అడుగుల ఎత్తుమేరకు తేరచి గంగమ్మను అదికారులు సాగనంపుతున్నారు. పాల నురగలతో కృష్ణమ్మ రివ్వున ఎగిసిపడుతూ వడివడిగా దూసుకు పోతుంది. డ్యాం రెడియల్ క్రస్ట్‌గేట్ల నుండి జాలువారే గంగమ్మ కిలోమీటర్ల మేర వర్షాపు జల్లులతోయాత్రికులను సంబరపెడుతుంది. పొంగి పోర్లుతున్న కృష్ణమ్మ తల్లి జలసవ్వడులతో వాగు లను, వంకలను సైతం ఒకటిగా కలుపుకుంటూ నాగార్జునుడి చెంతకు తరలిపోతుంది. బిరబిరా తిరు గుతూ జలరాసులను ముందుకు తోసుకుపో తుంది. ఈ కృష్ణమ్మ తల్లి రహదారి వెంట ప్రయాణం చేస్తున్న యాత్రికులను మంత్రముగ్ధ లను చేస్తుంది. ఎ యేటి కా ఏడాది సమృద్దిగా జలశయాలను నింపుతూ నిండుకుండ లను తలపించేలా తోనికిసాలాడింప చేస్తుంది. గంగమ్మ పరుగులతో నది ప్రవాహ కాలువలన్ని నిండుగా ఉంటూ కళకళాలాడుతుంటే గళగళపారుతున్న అ గంగమ్మ తల్లిని రైతన్న కన్నులారా వీక్షిస్తూ ఆనంద డోలికల్లో మునిగితేలుతున్నాడు. వరద తాకిడితో జలశయాలన్ని పోటేత్తుతున్నాయి. శ్రీశైలం డ్యాం నుండి ఎగిసిపడుతున్న అందాలను చూసేందుకు పర్యాటకుల రద్ది పెరుగుతుంది. కాగా శ్రీశైలం 10 రెడియల్ క్రస్ట్‌గేట్లను 15 అడుగుల ఎత్తు మేరకు తేరచి దిగువ సాగర్‌కు ఒక్క స్పిల్‌వే గుండా మాత్రమే 3,77,160 క్యూసేక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల స్పిల్ వే నుండి 2,22,118 క్యూసేక్కుల నీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 26,954 క్యూసేక్కుల నీరు, సుంకేసుల నుండి 1,17,453 క్యూసేక్కుల నీరు, హంద్రీ నుండి 10,300 క్యూసేక్కుల నీరు మొత్తం 3,76,825 క్యూసేక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది. కాగా వచ్చిచేరుతున్న ఇన్‌ఫ్లోను దృష్టిలో ఉంచుకోని రెండు విధ్యుత్ కేంద్రాల నుండి ఉత్పత్తి అనంతరం 65,534 క్యూసేక్కుల నీటిని, స్పిల్‌వే గుండా 3,77,160 క్యూసేక్కుల నీరు రమారమి మొత్తం 4,42,694 క్యూసేక్కుల నీరు డ్యాం నుండి దిగువకు విడుదల కొనసాగుతుంది. కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్ధ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. శ్రీశైలం రిజర్వయర్‌కు శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.50 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్ధ్యం 212.9198 టియంసిలుగా నమొదు అయింది. వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా, ఆంధ్ర రెండు విధ్యుత్ కేంద్రాల్లో ఉత ్పత్తి ముమ్మరంగా కొనసాగుతుంది.

## మాట తప్పనినేత వైఎస్ జగన్..

**- వాల్మీకి నగర్‌లో ఎమ్మెల్యేకి సన్మానం**

**ఆదోనిలీగల్, అక్టోబర్14, ప్రభాతవార్త ;** ఎన్నికల ముందు ఇచ్చిన అనేక హామీలను తు.చ. తప్పకుండా నెరవేర్చి మాట తప్పని మడమతిప్పని నేతగా ప్రజల మదిలో నిలిచారని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చిన ఘనత సీఎంకే దక్కుతోందన్నారు. 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వాల్మీకినగర్‌లో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, అధికారులు పార్టీ కార్యకర్తలతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. వాల్మీకి నగర్‌లో 342 గడపలను సందర్శించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన అమ్మ ఒడి, విద్యాదీవెన, రైతుభరోసా, పింఛన్ల పెంపు, వైఎస్సార్ చేయూత, పక్కా ఇళ్ల మంజూరు, జగనన్నకాల నీల్లో ఇంటి స్థలం వచ్చిందా లేక టిడ్కో ఇల్లు మంజూరయ్యిందా అని అడుగుతూ ప్రచారం చేశారు. సమస్యలు ఏవైనా ఉంటే తనదృష్టికి తీసుకురావాలని, ప్రజలను అడిగారు. రాష్ట్రాభివృద్ధి సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్య పడుతుందన్నారు. వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ డా. మధుసూదన్, లింగాయతీ, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్లు పోలకల్ రేణుక, మంజుల, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, పట్టణాధ్య క్షుడు దేవా, సీనియర్ నాయకులు చంద్రకాంత రెడ్డి, వార్డు ఇన్‌చార్జి సుధాకర్, బాబు, నాయకులు సింహం నాగేంద్ర, రామలింగేశ్వర యాదవ్, కిషోర్, రమేష్‌యాదవ్, కౌన్సిలర్లు చిన్నా, చలపతి, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.



## పేర్లు మార్పిడి తప్పా ప్రభుత్వం.. ప్రజలకు చేసిందేమి లేదు

**: మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు**

**ఆదోనిటౌన్, అక్టోబర్14, ప్రభాతవార్త ;** రాష్ట్రంలో ప్రభుత్వ భవనాలకు విద్యాసంస్థలకు మహానీయుల పేర్లు మార్పిడి తప్పా వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదని ఆదోని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు పేర్కొన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అధ్యక్షతన పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం ముందు రిలే నిరాహార దీక్ష శిబిరంప్రారంభమయ్యింది. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకుని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మీనాక్షినాయుడు మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోలన కార్యక్రమాలు, రిలే దీక్షలు జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగానే ఆదోనిలో కూడా ఈనెల 13, 14వ తేదీల్లో రెండు రోజులపాటు ఈ దీక్షలు కొనసాగుతాయన్నారు. ఎన్టీఆర్ హల్త్ యూనివర్సిటీకి పేరు మార్చడం సరికాదన్నారు. తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన మహానేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు అని చెప్పారు. అలాంటి గొప్ప వ్యక్తి నెలకొల్పిన యూనివర్సిటీకి పేరు మార్చడం సిగ్గుచేటన్నారు. ఈ దీక్షలో టీడీపీజిల ఆల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్‌అఫ్సర్‌బాషా, దొడ్డనగేరి శివప్ప, అల్తాఫ్‌అహ్మద్, ఇక్బాల్, అహ్మద్, ఎస్సీ సెల్ నాయకులు జయరామ్, మహబూబ్ బాషా, ఆన్వాల్ మహబూబ్‌బాషా, కునీమొహలాల సైదులాల , కార్మిక సంఘం నాయకుడు మల్లికార్జున, టీఎంఎస్ఎఫ్ నాయకులు రామాంజనేయులు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు పాండవగల్ అయ్యన్న, పెద్దహరివాణం గ్రామ నాయకులు ఆదిశేషిరెడ్డి, మండల నాయకులు బసవరాజు, మాజీ ఎంపీటీసీ నాగరాజు, పార్టీ ప్రెసిడెంట్ సయ్యద్‌బాషా తదితరులు దీక్షలో కూర్చొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# మూడు సంవత్సరాల వైసీపీ పాలన మురికి పాలన

- వైసీపీ ప్రభుత్వాన్ని గంగలోపడేయండి : మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే భూమా, ఫరూక్

**నంద్యాల,అక్టోబర్ 14, ప్రభాతవార్త:** మూడు సంవత్సరాల వైసీపీ పాలనలో ప్రజలను అష్టకష్టాలకు గురిచేసి కోట్లాది రూపాయల అప్పుల భారాన్ని ప్రజలపై మోపి నంద్యాల పట్టణాన్ని మురికికూపంగా మార్చిన వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొడదామని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గపు టిడిపి ఇన్‌చార్జ్ భూమా బ్రహ్మానందరెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఎన్ఎండి ఫరూక్‌లు పేర్కొన్నారు. అదిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు బాదుడే బాదుడు కార్యక్రమాన్ని పట్టణంలోని 13వ వార్డులో నిర్వహించారు. వార్డు ప్రజలు టిడిపి నేతలకు ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పద్మావతీనగర్, టెక్కె పరిసర ప్రాంతాల్లో చిన్నపాటి వర్షానికి మోకాలు లోతు నీరు ప్రవహించి పట్టణమంతా బురదమయం అయిందన్నారు. ఆప్రాంతంలోని ప్రజలు నిత్యావసర రేట్లు పెరిగాయని, డిజిల్, పెట్రోల్ రేట్లు, ఆర్టీసి బస్సు చార్జీలు పెరిగి పేద ప్రజలపై అధికభారాన్ని మోపారన్నారు. నంద్యాల పట్టణ టిడిపి హయాంలో అందమైన నగరంగా తీర్చి దిద్దామని గత మూడు సంవత్సరాల పాలనలో మురికికూపంగా మారిందన్నారు. ఎక్కడ చూసిన రోడ్లు గుంతలుపడి వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డికి చీమకుట్టినట్లు లేదని ఆరోపించారు. సంక్షేమం పేరుతో కొద్దిమందికి డబ్బులు వేస్తు ప్రజలందరిని పన్నులభారంతో వేదిస్తున్నారని వారు విమర్శించారు. చెత్త పన్నులు వేసి ఈ చెత్త ప్రభుత్వాన్ని తరమికొడదామన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని వారు కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర రైతుసంఘం నాయకులు గుంటిపల్లె హరిబాబు, వార్డు ఇన్‌చార్జ్ సుబ్బరాయుడు, దస్తగిరి, పట్టణ టిడిపి అద్యక్షుల కలీల్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయం-గుండం శేషిరెడ్డి

**బనగానపల్లె,అక్టోబర్14,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని పలుకూరు గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో రైతులకు శనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో గుండం శేషిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 98శాతం హామీలను నెరవేర్చిచిందని ఆయన తెలిపారు. ఎన్నో సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజల కోసం అమలుచేస్తూ కోట్లాది రూపాయలు కేటాయింపులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా తమ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని ఆర్‌బికే కేంద్రాల ఏర్పాటు, వివిధ పథకాలను ఆయన వివరించారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ కాశీం, మోహన్, కాటా వెంకటసుబ్బారెడ్డి, వడ్డె వెంకటేష్, రైతులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 572 ఎకరాలో పంటలు దెబ్బతిన్నాయి ; ఏఓ

**కౌతాళం, అక్టోబర్14, ప్రభాతవార్త ;** మండలంలో అధిక వర్షాల కారణంగా 572 ఎకరాల్లో పత్తి, మిరప పంటలు దెబ్బతిన్నాయని మండల వ్యవసాయ అధికారి శేషాద్రి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతుల వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ప్రభుత్వం ద్వారా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ధైర్యంగా ఉండాలన్నారు. రైతులకు అందుబాటులో వ్యవసాయ సిబ్బంది ఎల్లప్పుడూ ఉంటారని, తగిన సలహాలు, సూచనలు పొందాలని సూచించారు.

## విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**బనగానపల్లెరూరల్,అక్టోబర్14,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని టంగుటూరు గ్రామంలో రైతుభరోసా కేంద్రంలో మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి, లింగాల పెద్దశివారెడ్డి, గాలి హనుమంతరెడ్డి, వంగల సురేష్ కుమార్‌రెడ్డిల ఆధ్వర్యంలో శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. రైతు సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం నిరంతరంగా కృషి చేస్తుందని లింగాల పెద్దశివారెడ్డి, హనుమంతరెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డిలు అన్నారు. కార్యక్రమంలో భాగంగా శనగ విత్తనాలను వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని ప్రతిఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గోరుకంటి సూర్యనాగమద్దిలేటి, వంగల ప్రవీణ్ కుమార్‌రెడ్డి, రైతులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**కౌతాళం, అక్టోబర్14, ప్రభాతవార్త ;** మండలంలో ఈ యేడాది వర్షాలు ముందుగానే రావడం వల్ల రైతులు పత్తి, మిరప, వేరుశనగ, ఉల్లి తదితర పంటలు వేశారని, మంచిగా పంటలు ఎదిగే సమయంలో అధిక వర్షాలు, తుఫానుల వల్ల పంటలన్నీ దెబ్బతిన్నాయని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలో అధిక వర్షాల వల్ల ఈ యేడాది నది తీర గ్రామాలు పూర్తిగా పంటలు దెబ్బతిన్నాయన్నారు. రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయారన్నారు. బదినేహాల్, రౌడూరు, కాత్రికి, మల్లన్నహట్టి, కరణి, చిరుతపల్లి గ్రామాల్లో రైతు సంఘం బృందం పరిశీలించారు. రైతులకు ఎకరానికి రూ.50 వేల వరకు పెట్టుబడులు పెట్టారని, రైతులకు ఎకరాకు రూ.30 వేల దాకా ప్రభుత్వం పరిహారం అందించాలన్నారు. ఈ వరదల వల్ల నష్టపోయిన పొలాలను వ్యవసాయ అధికారులు పరిశీలించి నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపాలన్నారు. ప్రతిరైతుకు పరిహారం అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతుసంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశులు, మేలిగిరి ఈరన్న, రైతుసంఘం నాయకులు ఉలిగయ్య, లక్ష్మన్న, పామన్న, రామాంజనేయులు, వలి, ఈరన్న, లసుమన్న తదితరులు పాల్గొన్నారు.

## కమిటీ సభ్యుల నియామకం

**బనగానపల్లెరూరల్,అక్టోబర్14,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలోని బనగానపల్లె నియోజకవర్గానికి చెందిన బనగానపల్లె పట్టణ తెలుగుదేశం పార్టీ కమిటీని నియమించినట్లు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి తెలిపారు. టీడీపీ బనగానపల్లె పట్టణ అధ్యక్షులుగా దూదేకుల కాశింబాబు, ఉపాధ్యక్షులుగా బొబ్బల దివాకర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా బెస్త రమణ(టైలర్), ఈసారి పార్వతి, సయ్యద్ అమీర్ ఖాన్, సెక్రటరీలుగా మధురమేని వాణి, జక్కు రమాదేవి, అత్తార్ మహమ్మద్ జహీర్‌లను నియమించినట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్బంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో టీడీపీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలియజేశారు. అలాగే తమను పట్టణ టీడీపీ కమిటీ సభ్యులుగా ఎంపిక చేసినందుకు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమ కట్టడాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తాం

**పత్తికొండ,అక్టోబర్14,ప్రభాతవార్త:** ప్రభుత్వ స్థలాలల్లో అక్రమ నిర్మాణాలకు పాల్పడితే అటువంటి వారి పై కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ విష్ణుప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం పత్తికొండ పట్టణంలోని ఆదోని రోడ్డులో గల హీరో హోండా షోరూమ్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలంలో అక్రమంగా కట్టిన కల్వర్టును తహసీల్దార్ ఆధ్వర్యంలో జేసీబీతో తొలగించారు. ప్రభుత్వ స్థలాలలో ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు, కల్వర్టు నిర్మాణాలు చేపట్టినవారి పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలకు పాల్పడి ఉంటే వాటిని వెంటనే తొలగించాలని లేనిపక్షంలో అటువంటి వారి పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. అక్రమంగా కట్టుకున్నవారందరికి స్థానిక అధికారులు నోటీసులు ఇవ్వాలని తహసీల్దార్ ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాలునాయక్, వీఆర్వో సాగర్‌రెడ్డి, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి గెలుపుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకట్రాముడుచౌదరి

**తుగ్గలి,అక్టోబరు 14,ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలు అవస్థలు పడుతున్నారని దీంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు పార్టీ గెలుపుకు సైనికుల్లా పనిచేయాలని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకట్రాముడుచౌదరిలు పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ రాష్ట్రాన్ని పాలించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. వైసిపి పాలనలో అభివృద్ది శూన్యమన్నారు. గతంలో తెదేపా ప్రభుత్వం ఎన్నో పథకాల ద్వార రూ.వేల కోట్లు ప్రజలకు సబ్సీడీలు, పనిముట్లు తదితరాల రూపంలో ప్రజలకు అందించేదన్నారు. వైసిపి ప్రభుత్వం ఆ పథకాలకు చరమగీతం పాడిందన్నారు. గతంలో కోట్లాది రూపాయలు విలువైన రాయితీలిచ్చిన తెదేపా పార్టీ ఎక్కడా ప్రచారం చేసుకోలేదన్నారు. తద్వార రాష్ట్రంలో వైసిపి పాలనపై రాష్ట్ర ప్రజలు అసహనంతో ఉన్నారని దీంతో టిడిపి విజయానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగాపోరాడి పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుదామన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయం తెదేపాదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఓటు నమోదు కార్యక్రమం వేగవంతగా జరగాలి

నందికొట్కూరు,అక్టోబర్ 14,ప్రభాతవార్త: పట్టబద్రులు తమ ఓటు నమోదు కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేసుకోవాలని ఆర్డీఓ దాసు తెలిపారు. శుక్రవారం స్తానిక రెవెన్యూ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం ఈ నెల 1వ తేదీ నుండి నమోదు ప్రారంభమైందని, ఇది నవంబరు 7వ తేదీ ముగుస్తుందన్నారు. ఇప్పటి వరకు ఉన్న ఓట్లు అన్ని రద్దు అయ్యాయని కావున 2019 30లోగా పట్ట పొందిన ప్రతి గ్రాడ్యుయేట్. పీజి చేసిన వారు తప్పని సరిగా ఫారం 18 ద్వార ఓటు నమోదు చేసుకోవాలని, టీచర్ల నమోదుకు ఫారం 19ద్వారా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆన్‌లైన్ ద్వారా సైతం నమోదు చేసుకొని పత్రాలను రెవెన్యూ కార్యాలయంలో అందజేయాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ రాజశేఖర్‌బాబు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ శివమ్మ మృతి

**హొళగుంద, అక్టోబర్ 14, ప్రభాతవర్త :** మండల పరిధిలోని హెబ్బటం గ్రామం మాజీ సర్పంచ్ శివమ్మ (75) శుక్రవారం మృతి చెందారు. వయసు పైబడి అరోగ్యం సహకరించక మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. సర్పంచ్ గా గ్రామానికి చేసిన సేవలు గ్రామ పెద్దలు కొనియాడారు. పలువురు శివమ్మ మృతుకి సంతాపం తెలియచేసి ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## సారువచ్చే - పరిసరాలకు పరిశుభ్రత వచ్చే

**మహానంది,అక్టోబర్ 14, ప్రభాతవార్త:** స్థానిక ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం అధికారుల పనితీరుకు అద్దం పడుతుంది. అసలే వానకాలం ప్రారంభమై నాలుగు నెలల గడుస్తున్నా పరిశుభ్రతపై కన్నెత్తిచూడని అధికారులు ఎమ్మెల్యే మహానంది గ్రామ పర్యటనకు వస్తున్నాడన్న సమాచారంతో అఘమేఘాలమీద స్వచ్ఛభారత్‌కు శ్రీకారం చుట్టారు. దోమల బేడద తట్టుకోలేకపోతున్నాం, మురుగునీటి వాసన భరించలేకున్నాం, చెత్తాచేదారంతో రహదారులు నిండిపోయాయి మహాప్రభో అని మొరపెట్టుకున్నా కనికరించని అధికారులు ఇప్పుడు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నారు. అధికారుల తీరు సిబ్బంది హడావిడి చూసి గ్రామప్రజలు ముక్కున వేలేసుకున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలంటే ఎమ్మెల్యే రావాలా? అంటూ గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదే కాకుండా గ్రామంలో ఎన్నోరోజుల నుంచి ఈశ్వర్‌నగర్ కాలనీలో అసంపూర్ణంగా ఉన్న మంచినీటి పైపులైన్ నిర్మాణాన్ని ముగించేశారు. ఈశ్వర్‌నగర్ కాలనీలో ప్రధానమురికినీటి కాల్వ యందు ఎన్నోరోజులుగా పేరుకుపోయిన చెత్తచేదారాలతో పేరుకుపోయి రోడ్డుమీద మురుగునీరు ప్రవహించినా కూడ పట్టించుకోని అధికారులు ఎమ్మెల్యే రాకతో కాల్వపూడికలు, రోడ్డువెంట ఉన్న పిచ్చిమొక్కలు, చెత్తచేదారాన్ని తొలగించారు. ఎమ్మెల్యే పర్యటనతోనైనా అధికారుల్లో మార్పు వచ్చి తమ బాధ్యత సక్రమంగా నిర్వహించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## సమస్యలు పరిష్కరించకపోతే ఉధృతం చేస్తాం

**ఆదోనిలీగల్, అక్టోబర్14, ప్రభాతవార్త ;** ఎల్ఐసీ ఏజెంట్ల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని లియాఫీ బ్రాంచి గౌరవాధ్యక్షులు పి.శంకరయ్యగుప్త, అధ్యక్షుఉ వీరారెడ్డిలు అన్నారు. ఆల్ ఇండియా లియాఫీ (ఐఏఎఫ్ఐ) జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త పిలుపు మేరకు ఏజెంట్ల సమస్యలు కొనసాగిన ఆందోళనలు శుక్రవారానికి 44వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ క్లియా (సీఎల్ఐఏ) ప్రయోజనాలు పెంచి, ఏజెంట్ పిల్లలకు విద్యారుణాలు ఇవ్వాలన్నారు. గ్రాట్యుటీ పెంచి గ్రాట్యుటీ లెక్కింపు విధానం మార్చాలన్నారు. ప్రతి ఏజెంట్‌కు గ్రూపు మెడిక్లెయిమ్ ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ టర్మ్ ఇన్సూరెన్స్‌ను పెంచాలన్నారు. లియాఫీ ఆదోని బ్రాంచి జనరల్ సెక్రటరీ దేశాయి చంద్రన్న, కోశాధికారి సిద్ధలింగ, జోనల్ నాయకులు వెంగళ్‌రెడ్డి, డివిజనల్ నాయకులు బడేసాబు, విశ్వనాథ్, హతీఫ్, రఘునాథ్‌రావు, మారెన్న, చిగిళి వెంకటేష్ పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే మహానంది రాక

**మహానంది,అక్టోబర్ 14, ప్రభాతవార్త:** నేడు మహానంది గ్రామ పర్యటన నిమిత్తం శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి వస్తున్నట్లు మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా వస్తున్నట్లు ఆయన తెలిపారు. మహానంది ఇన్‌చార్జ్ ఎంపిడిఓ శివనాగజ్యోతి, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు.

## లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో ప్రపంచ దృష్టి దినోత్సవం

**నంద్యాల,అక్టోబర్ 14, ప్రభాతవార్త :** పాఠశాలల్లో చదివే చిన్నారులకు మిటమిన్ ఎ లోపం లేకుండా బలవర్ధకమైన ఆహారాన్నిఅందించి వారికి దృష్టిలోపం లేకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే అని లయన్స్‌క్లబ్‌సీనియర్ సభ్యుడు శ్రీనివాస అప్టికల్స్ యజమాని కశెట్టి వేణుమాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ దృష్టి దినోత్సవ సందర్బంగా స్థానిక చిన్మయస్కూల్‌లో చదివే 130 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. పాఠశాలల్లో అందించే గుడ్డుతోపాటు పౌష్టికాహారాన్ని విద్యార్థులకు ప్రభుత్వం అందించే గోరుముద్ద పథకాన్ని సక్రమంగా అమలుచేయాలని సూచించారు. విద్యార్థులు రాబోయే తరానికి యువకులని వారి ఆరోగ్యమే దేశానికి ప్రథమ కర్తవ్యమన్నారు. దృష్టిలోపం ఉన్న పదిమంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణి చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చంద్రమోహన్, కూర ప్రసాద్, ఎంఎ గుప్తా పోసిన సుబ్బరావు, పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అపిన అధికారులు

**నంద్యాల విద్య,అక్టోబర్ 14, ప్రభాతవార్త:** అధునిక యుగం, కంప్యూటర్ కాలంలోకూడ తల్లిదండ్రులు మూర్ఖంగా అలోచిస్తు చిన్నారుల భవిష్యత్తును చిదిమేస్తున్న సంఘటనలు కోకోల్లలుగా జరుగుతున్నాయి. శుక్రవారం నంద్యాలమండలం సుగాలిమెట్టలో 14 సంవత్సరాల వయస్సు గల బాల్య వివాహాలను అధికారులు అడ్డుకున్నారు. వధువు, వరుడు తల్లిదండ్రులతో సమావేశమై చర్చించారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి టి శారదా, ఎస్‌బి సిసి జిల్లా కో అర్డినేటర్ విజయ్‌కుమార్, పద్మలు కలసి వారి తల్లిదండ్రులను తాలూక సిఐ వద్దకు పిలిపించి చర్చించారు. వారికి అవగాహన కల్పించారు. వధువు అయిన బాలికను కెజిబివి పాఠశాలకు పంపించారు. ఆ అమ్మాయి క్షేమంను క్రమం తప్పకుండా ఒక మహిళా ఎఎస్ఐ బేగంకు విధులను అప్పగించారు. కాన్సిస్టేబుల్ విశ్వనాథ్, ఎఎస్ఐ వారికి అవగాహన కల్పించారు. భవిష్యత్తులో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారు నడుచుకోవాలని సూచించారు.

## మన ఊరిని ప్రశాంతంగా ఉంచుదాం-సిఐ

**వెల్దుర్తి,అక్టోబర్14,ప్రభాతవార్త :** కేసులో రాజీ అయి మన ఊరిని ప్రశాంతంగా ఉంచుదామని వెల్దుర్తి సిఐ యుగంధర్ బాధితులతో అన్నారు. స్థానిక వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం నేషనల్ మెగా లోక్‌ఆదాలత్‌పై సిఐ అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా సిఐ మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఎస్పీ సిద్దార్థ్‌కౌశల్ ఆదేశాల మేరకు వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులలో కక్షిదారులకు అవగాహన కల్పించారు. వచ్చేనెల 12.11.2022న జరిగే నేషనల్ మెగా లోక్‌ఆదాలత్ లోగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంట ఎస్సై రామమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో విద్యుత్ బిల్లుల రీడింగ్ చేయండి

**వెల్దుర్తి,అక్టోబర్14,ప్రభాతవార్త :** విద్యుత్ సిబ్బంది సకాలంలో విద్యుత్ బిల్లుల రీడింగ్ చేయాలని విద్యుత్ వినియోగదారులు కోరుతున్నారు. వెల్దుర్తి పట్టణానికి చెందిన సయ్యద్‌బాష, ఖలీల్, శేఖర్‌లు శుక్రవారం పాత్రికేయులతో మాట్లాడుతూ గతనెల4న తమ ఇంటి, షాపుల బిల్లుల రీడింగ్‌ను విద్యుత్ సిబ్బంది చేసి బిల్లులు తమకు అందించారన్నారు. అయితే ఈనెల 8వ తేది కొందరికి, 10వతేది కొందరికి ఇలా చేయడం వల్ల యూనిట్‌లు, స్లాబ్‌ల రేట్లు పెరిగి తమకు ప్రతినెల వచ్చే బిల్లు కంటే ఎక్కువ బిల్లు వస్తుందన్నారు. విద్యుత్ ఏఇ, ఉన్నతాధికారులు ఈ విషయంపై స్పందించి సకాలంలో విద్యుత్ బిల్లుల రీడింగ్‌ను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## నేడు పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి రాక

**వెల్దుర్తి,అక్టోబర్14,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలానికి శుక్రవారం పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి వస్తున్నారని ఎంపిడిఓ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ మండలంలోని శ్రీరంగాపురం గ్రామపంచాయతీలో ఈనెల15న (నేడు)శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. మండలంలోని అన్నిశాఖల అధికారులు, వాలంటీర్లు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపిడిఓ ఆదేశించారు.

## త్వరలో మున్సిపల్ హెచ్‌ఎంలకు డీడీఓ అధికారాలు

**ఆదోనిలీగల్, అక్టోబర్14, ప్రభాతవార్త ;** ఈనెల ఆఖరిలోపు మున్సిపల్ హెచ్‌ఎంలకు డీడీఓ అధికారాలు వస్తాయని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ ఉన్నతపాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జీవోనం. 84 ద్వారా స్కూల్ ఎడ్యుకేషన్‌లో పాఠశాల పర్యవేక్షణ, పరిపాలన విద్యాశాఖలోకి బదలాయించినందున త్వరలోనే స్కూల్ ఎడ్యుకేషన్‌లో ఉండే టీచర్‌లకు వర్తించే పీఎం సర్వీస్ రూల్స్, బదిలీలు, పదోన్నతులు, అన్ని సౌకర్యాలు వచ్చేలా కృషి చేస్తామన్నారు. నాయకులు రవి, నాగరాజు, రమేష్‌నాయుడు, వీరచంద్రయాదవ్, లోక్యానాయక్, నరసింహుడు, నాగేంద్రప్ప, ప్రహ్లద్, సుంకన్న, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 16 న జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ ప్రదానం

**కర్నూలు న్యూ సిటీ, అక్టోబర్ 14, ప్రభాతవర్త :** జీ తెలుగు జర్నీలో తమతో పాటు నడిచిన నటులని , డైరెక్టర్లని , రచయితలని , ప్రొడ్యూసర్లని , ఇతర జీ కుటుంబ సభ్యులని ఎల్లప్పుడూ ప్రోత్సయిస్తూ జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ ' ను అక్టోబర్ 16 న ప్రదానం చేయనుంది. ప్రతి సంవత్సరం అద్భుతమైన ప్రజాదరణ కనబరిచిన జీ కుటుంబ సభ్యులని గౌరవిస్తూ ఈసారి కుటుంబం అవార్డ్స్ మునుపెన్నడూ లేనంత గ్రాండ్ గా కాస్త ఎంటర్టైన్మెంట్ డోస్ పెంచుతూ నిర్వహింపబడానికి ప్లాన్ చేస్తుంది.. సినీ, టీవీ ప్రముఖులు తరలివచ్చిన ఈ అవార్డ్స్ ఫంక్షన్ ను తిలకించాలంటే అక్టోబర్ 16 న ఆదివారం సాయంత్రం 5:30 దాకా వేచి చూడాలి.! శ్రీముఖి , సుధీర్, ప్రదీప్ యాంకర్లుగా వ్యవహరించిన ఈ ఈవెంట్ ఉత్తమ కథానాయకుడు , ఉత్తమ భార్య , ఉత్తమ కుటుంబం , ఉత్తమ భర్త వంటి మరెన్నో కేటగిరీల్లో అవార్డ్స్ ను అందజేయనుంది. హీరోయిన్లు అంజలి , లక్ష్మి రాయ్ , జీ అత్తాకోడళ్లు, సీరియల్ హీరోహీరోయిన్లు చేసిన అద్భుతమైన డాన్స్ ప్రదర్శనలు , జీ సరిగమప గాయకుల మైమరిపించే పెర్ఫార్మన్స్, డాన్స్ ఇండియా ఇండియా తెలుగు కంటెస్టెంట్స్ యొక్క ఎనర్జిటిక్ స్టెప్స్ ఆకట్టుకోనున్నాయి. జీ తెలుగు కుటుంబ సభ్యులతో పాటు , నటులు అంజలి , లక్ష్మి రాయ్ , నవీన్ చంద్ర , కలర్స్ స్వాతి , బాబు మోహన్ , సాయి కుమార్ , సోహెల్ , తేజ సజ్జ , శ్రీనివాస్ రెడ్డి , నిహారిక కొణిదెల , ఎస్తర్ , శివ బాలాజీ , మ్యూజిక్ డైరెక్టర్ రఘు కుంచే , దర్శకులు బోయపాటి శ్రీను , మారుతీ , తేజ,మల్లిడి వసిష్ఠ తదితరులు ఈ వేడుకలో పాల్గొననున్నారు .

## తెదేపా పార్టీ అంటే కోట్ల,కెఈ కుటుంబం కాదు..!

- వాల్మీకుల పార్టీ తెలుగుదేశం - సీనియర్ న్యాయవాది వీరన్ననాయుడు



**ఆదోని,అక్టోబరు 14,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అంటే కోట్ల, కెఈ కుటుంబం కాదని తెదేపా ఆవిర్భావం నుండి వాల్మీకుల పార్టీ తెలుగుదేశం పార్టీ అని సీనియర్ న్యాయవాది వీరన్ననాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద తెదేపా నాయకులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు వీరన్ననాయుడు తన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలో తెదేపా హయాంలో వాల్మీకులు కెఈ కుటుంబం, కోట్ల కుటుంబం కోసం హతులు, హంతకులుగా మారి జైలు జీవితాలను గడిపారన్నారు. ఇక నుండి వారి అనుచరులుగా ఉండ కుండ మెజార్టీగా బిసి, వాల్మీకులు ఉండి పాలకులుగా మారాలని పిలుపునిచ్చారు. ఆలూరు నియోజక వర్గంలో ఏ మారుమూల ప్రాంతం చూసినా అభివృద్ధి జరగలేదన్నారు. తన సొంత ఊరు ములుగుందంలో ఊరు చెరువు తెగిపోతే నాయకులు కానీ, అధికారులు కానీ పట్టించుకోలేదన్నారు. హొళగుంద మండలంలోని హెబ్బటం, నాగనాథనహల్లి వాగులు, రోడ్లకు భూమిపూజలు చేశారు తప్ప ఇంతవరకు పనులు చేపట్టలేదని విమర్శించారు. ఆలూరు నియోజకవర్గంలో 6మండలాలకు సంబంధించి తెదేపా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానన్నారు. తెదేపా అధిష్టానం ఆలూరు నియోజకవర్గానికి బిసి అభ్యర్థి అయిన తనకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపుతానన్నారు.

## 'కత్తి నరసింహారెడ్డిని గెలిపించండి - ఎస్టీయు'

**కొలిమిగుండ్ల, అక్టోబరు 14, ప్రభాతవార్త :** రాబోయో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిల్లో మొదటి ప్రాధాన్యత ఓటును ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డికి వేసి గెలిపించాలని ఎస్టీయు జిల్లా అసోషియోట్ అధ్యక్షులు శ్రీనివాసులు, మండల అధ్యక్షులు వెంకటరమణయ్య, రమణ తదితరులు కోరారు. ఈమేరకు శుక్రవారం వారు మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని కస్తూరిబా, మోడల్ స్కూల్ నందు బోజన విరామ సమయంలో ఉపాధ్యాయులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీగా ఉపాధ్యాయులకు సేవలందించే కత్తి నరసింహారెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు.

## 22న ఎల్లార్తి 360వ ఉరుసు ఉత్సవాలు

**హొళగుంద,అక్టోబరు 14,ప్రభాతవార్త :** ఈనెల 22వ తేదీ నుండి ఎల్లార్తి షేక్షావలి, షాషావలి తాతల 360వ ఉరుసు ఉత్సవాలు జరుగుతాయని గ్రామ సర్పంచ్ కురువ చాముండేశ్వరి, వైకాపా యువ నాయకులు దర్గప్ప, గిరిలు శుక్రవారం తెలిపారు. ఈ సందర్బంగా సర్పంచ్ చాముండేశ్వరి ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి దర్గా వరకు రోడ్డును లెవెల్ చేస్తూ, డ్రైనేజీ (పారిశుద్యం) పనులు చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఉరుసుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ ట్యాంకర్ల ద్వార భక్తులకు తాగునీరు సరఫరా చేస్తామని అలాగే బళ్లారి, ఆదోని, గుంతకల్ నుండి ప్రత్యేక బస్సులను డిపో మేనేజర్లతో మాట్లాడు ఏర్పాటు చేస్తామన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమం

**ఆలూరు,అక్టోబరు 14,ప్రభాతవార్త :** రాష్ట్రంలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆలూరులోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల మరియు బాలికల ఉన్నత పాఠశాలలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం ఎస్‌టియు, యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల ఆద్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయా పాఠశాలలో గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా ఉపాధ్యాయులకు ఫారం 18,19లను పంపిణీ చేసి ఓటు నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఈసారి జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డిని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోతుల నాగరాజులకు ప్రతిఒక్కరు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశ్విన్‌కుమార్, బసవరాజు, నాగరాజు, యూసుఫ్, సూర్యనారాయణ, నేమకల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సి.పి.యం.పార్టీ జోక్యంతో రస్తా వివాదం పరిష్కారం

**నందికొట్కూరు,అక్టోబర్ 14,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొనిదేల గ్రామంలో ఇటీవలే సంజీవరెడ్డి అనే వ్యక్తి సర్వే నెం.69ఏ భూమిని కొనుగోలు చేశాడు. అయితే పై పొలాలకు దాదాపు 50 ఏళ్ళుగా ఉన్న రస్తాలో రాళ్ళ కట్టడం కట్టి పై పొలాలకు రస్తా లేదని రైతులను అడ్డుకున్నాడు. పంటలు చేతికి వచ్చాయి పనులు చేసుకోవాలంటే రస్తాలేదని రైతులు అనేక చోట్ల పంచాయితీలు ఏర్పాటు చేసిన ఆ రైతు ససేమిరా అనడటంతో రైతులు సి.పి.యం.పార్టీని ఆశ్రయించారు. శుక్రవారం సి.పి.యం.పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు, బెస్తరాజు, బాస్కర్‌రెడ్డి, పక్కీర్‌సాహెబ్ రస్తాను సంధర్శించి రైతుతో చర్చించారు. రైతు సంజీవరెడ్డి కొనుగోలు చేసిన 5 సెంట్ల భూమికి నష్ట పరిహారంగా సెంటుకు రూ.25 వేలు చొప్పున చెల్లించేలా నందికొట్కూరు యం.పి.పి. మురళీకృష్ణారెడ్డి సమక్షంలో ఒప్పందం చేసుకొని ఇక పై పొలాల రైతులకు రస్తా విషయంలో భవిషత్తులో ఎలాంటి అభ్యంతరం చేయరాదని ఒప్పందం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## తురవగల్లులో నాడు - నేడు కింద పనులకు భూమిపూజ

**ఆస్పరి,అక్టోబరు 14,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగరడోన పంచాయతీ మజార గ్రామమైన తురవగల్లు ఎంపిపి పాఠశాల నందు హెచ్ఎం రమణ ఆద్వర్యంలో శుక్రవారం నాడు-నేడు ఫేస్-2 కింద పాఠశాల గదులకు భూమిపూజను ఎంపిటిసి నరసప్ప, సర్పంచ్ తనయుడు రాజన్నలు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నాడు-నేడు కింద విద్యాభివృద్దికి ఎంతో కృషి చేస్తుందనాన్నరు. గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వం విద్య పట్ల ఎక్కువ చొరవ చూపుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసి ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ శ్రీనివాసులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ భారతి, వైసిపి నాయకులు ఓబులేషు, నరసన్న, మల్లి, వార్డుమెంబర్ హనుమేష్, ఉపాధ్యాయులు రాముడు, ఆదెప్ప పాల్గొన్నారు.

## విద్యార్థులకు మంచి భోదన అందివ్వండి

- ఎంఈఓ మస్తాన్‌రావు

**చిప్పగిరి,అక్టోబరు 14,ప్రభాతవార్త :** విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో మంచి భోదన ఇవ్వాలని ఎంఈఓ మస్తాన్ రావు ఎంపిపి పాఠశాల, జెడ్పిహెచ్ పాఠశాల సిబ్బందికి సూచించారు. శుక్రవారం చిప్పగిరి ఎంపిపి పాఠశాల, రామదుర్గంలోని ఎంపిపి పాఠశాల జడ్పిహెచ్ పాఠశాల మరియు అంగన్‌వాడి సెంటర్‌లను భోదనతీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్న అనంతరం మద్యాహ్న భోజనం, అటెండెన్స్ రికార్డులు పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి చదువుతో పాటు సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. గురువులు, పెద్దలను గౌరవించుట మన సంప్రదాయమన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా వచ్చి భోజనం చేయాలన్నారు. కరోనా కాలంలో పౌష్టికాహారం దినుసులు ఇంటికి ఇచ్చినందుకు సరిగా సద్వినియోగం చేసుకోలేని పక్షంలో ఇప్పుడు కేంద్రాల్లోనే భోజనం చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కలిసి ఉంటే కలదు సుఖం

**దేవనకొండ,అక్టోబరు 14,ప్రభాతవార్త :** వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా ఉంటే కలదు సుఖం అనే నినాదంతో ముందుకు వెళ్తే మళ్లీ 2024ఎన్నికల్లో విజయం మనదేనని జడ్పిటిసి కిట్టు, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జునలు అన్నారు. శుక్రవారం స్థానిక గెస్ట్‌హౌస్ నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తాడేపల్లి సిఎం క్యాంప్ కార్యాలయం నందు ఆలూరు తాలుకకు సంబంధించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో సిఎం జగన్ దృష్టికి మండల సమస్యలను వివరించడం జరిగిందన్నారు. దేవనకొండ మండల కేంద్రంలో ప్లేగ్రౌండ్ కావాలని సిఎంని కోరామన్నారు. అలాగే మండలానికి హంద్రీనీవా నీటి ద్వార 40వేల ఎకరాలకు సాగునీరు అందించాలని పిల్ల కాలువల పనులు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే పూర్తి చేయాలని కోరారు. అలాగే వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని కోరారు. మండల నాయకులు మండలానికి సంబంధించినటువంటి పలు సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లగా వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని ఈ సమీక్ష సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు కందనాతి రంగన్న, తెర్నేకల్ రాజన్న, ఐరనబండ నరసింహయ్యస్వామి, శ్రీనివాసులు, సుధాకర్‌రెడ్డి, గుమ్మరాళ్ల రాజు, రాముడు, హనుమన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్ర ప్రచార ఆటోలు ప్రారంభోత్సవం

**ఆదోని రూరల్,అక్టోబరు 14,ప్రభాతవార్త :** భారత్ జోడోయాత్ర సందర్బంగా ప్రచార ఆటోలను నియోజకవర్గ భాద్యులు నీలకంతప్ప, పిసిసి కార్యదర్శి చింతలమోహన్‌రావు, మాజీ కౌన్సిలర్ దిలీప్ దోకా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మారుతిరావులు ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ ప్రచార ఆటోలు ఆదోని నియోజకవర్గంలో భారత్ జోడోయాత్రకు సంబంధించి ప్రజలకు సమాచారం అందివ్వడం జరుగుతుందన్నారు. అలాగే ప్రజలు రాహుల్‌గాంధీ పాదయాత్రకు పెద్దఎత్తున తరలివచ్చి యాత్రలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు దేవిశెట్టి వీరేష్, సాయినాథ్, మద్దిలేటి, మాణిక్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌జెడి, డిఇఓ, ఎంఇఓలపై లోకాయుక్తలో ఫిర్యాదు చేసిన బిటిఎఫ్ అధ్యక్షులు

**నంద్యాల విద్య,అక్టోబర్ 14, ప్రభాతవార్త:** తప్పులపై తప్పులుచేస్తు మహిళా ఉపాధ్యాయులను వేదిస్తు అవమానపరుస్తు అక్రమ మార్గాల్లో ప్రజాధనం వృదాచేస్తు విద్యాశాఖకే మచ్చతెస్తున్న ప్రస్తుత నంద్యాల, పూర్వపు గడివేముల ఇన్‌చార్జ్ ఎంఇఓ బ్రహ్మంపై ఆయనకు వత్తాసు పలుకుతున్న డిఇఓ, ఆర్జేడిలపై శుక్రవారం బిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కొప్పెర సతీష్‌కుమార్ లోకాయుక్తలో పిర్యాదుచేశారు. వివరాల మేరకు గడివేముల మండలం కొరటమద్ది ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్నభోజన పథకంకు ఇద్దరు మహిళలు వంటవండుతుండగా ముగ్గురికి జీతాలు చెల్లించి ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్‌లో ఓ ఉపాధ్యాయురాలికి తప్పుడు స్పౌజ్ సర్టిఫికెట్ ఇచ్చారని, ఎస్పీజి ఎయిడెడ్ పాఠశాలలో యాజమాన్యంతో కలిసి విజయరాణి అనే టీచర్‌కు 6 నెలల జీతాలు మంజూరు చేయకుండా అవమానించి వేదించిన వైనంపై కొరటమద్ది పాఠశాలలో హిందీపండితురాలు నాగసుందరిపై నిబంధనలకు వ్యతిరేకంగా సెలవులో ఉన్నప్పుడు విచారణ చేసి తప్పుడు నివేదిక ఇచ్చి సస్పెన్షన్‌గురిచేసి అలవెన్స్ మంజూరు చేయకుండా వేదించారని అరోపించారు. ఈతప్పులకు కడప ఆర్జేడి, నంద్యాల, కర్నూలు డిఇఓలు విచారణ చేయకుండా కాలయాపన చేస్తున్నారని తగిన చర్యలు తీసుకోవాలని లోకాయుక్తలో ఫిర్యాదుచేశారు. ఈసమస్యలపై ప్రిన్సిపాల్ సెక్రటరీకి ఫిర్యాదుచేయగా విచారణకు అదేశిస్తే నేటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. కార్యక్రమంలో లోకాయుక్త సంస్థ వద్ద ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు కసరత్తు షూరు



గిరిజన నాయకులను ఓటు అభ్యర్థిస్తున్న దృశ్యం

**నంద్యాల హాస్పటల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం భాగంగా బైరీ ఓంకారమయ్య అఖిలభారత ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు డి వెంకటేశ్వర్లును కలసి తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. నంద్యాల ఏకలవ్య కార్యలయ సమవేశ భవనంలో మాట్లాడుతూ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2023 పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పోటీచేస్తున్న బైరీ ఓంకారమయ్యకు తమ మద్దతు పూర్తిగా ఉంటుందని పట్టుదలతో పోరాడే ఉద్యమకారులను శాసన మండలికి పంపిస్తే మన సమస్యల త్వరగా పరిష్కరించుకోగలమన్నారు. అందుకు ఓంకారమయ్య మంచి వర్కర్ అన్నారు. బైరీ ఓంకారమయ్య మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడుతానని ఆయన పేర్కొన్నారు. ఈసమావేశంలో గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బిసి



అసుప త్రిలో చికిత్స చేయిస్తున్న బిసి

**కోవెలకుంట్ల, అక్టోబరు 14, ప్రభాతవార్త :** అదిక వర్షాలకు దెబ్బతిన్న పంటలను, చూసి రైతులను ఓదార్చడానికి వెళ్లుతుండగా ఓ వ్యక్తిం మోటారు బైకుపై నుండి కింద పడి ప్రానాపాయ స్థితిలో కొట్టు మిట్టాడుతుండగా బిసి తన వాహనాన్ని అపి అతనిని అసుపత్రికి తరలించి మానవత్వము చాటుకున్నారు. వివరాలోకి వెల్లితే మాజీ యంయల్ఎ బిసి జనార్ధనరెడ్డి శుక్రవారము సంజామల మండలంలోని ఎగ్గోని తదితర ప్రాంతాల రైతులను ఓదార్చడాకి బనగానపల్లె నుండి కోవెలకుంట్ల మీదుగా వెళ్లుతుండగా సొదరదిన్నె వద్ద మోటారు బైకు అక్సిడెంట్ అయి గాయాలు తగిలి కొట్టుమిట్టాడుతున్న వ్యక్తిని చూసి తన వాహనాన్ని అపి గాయపడిన వ్యక్తి దగ్గరకు వెల్లి ఓదార్చడముతో పాటు 108 అంబులెన్సును పిలిపించి అసుపత్రికి తరలించి దగ్గరుండి వైద్యము చేయించి తన ఉదార స్వబావాన్ని చాటుకున్నాడు.

# రానున్న ఎన్నికల్లో ఆలూరు గడ్డపై వైకాపా జెండా ఎగురవేస్తాం

**హొళగుంద, అక్టోబరు 14, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో ఆలూరు గడ్డపై వైకాపా జెండాను ఎగురవేస్తామని హొళగుంద మండల కన్వినర్ షఫీవుల్లా, ఎంపిపి నూర్జహాన్ తనయుడు ఈసా, సింగిల్‌విండో చైర్మన్ మేలిగిరి మల్లికార్జున, వైస్ ఎంపిపి తనయుడు కెంచప్ప, వైసిపి నాయకులు శేషప్పలు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలో గురువారం ఆలూరు నియోజకవర్గ నాయకులతో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆద్వర్యంలో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. అలాగే హొళగుంద మండలం



లో నెలకొన్న సమస్యల గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మండలంలో రోడ్లు, తాగునీరు, హొళగుంద జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని అలాగే మండలంలోని చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులకు విద్యాభోదన సక్రమంగా అందడం లేదన్నారు. హొళగుంద-మార్లమడికి రోడ్డు పిఆర్‌లో ఉందని ఆ రోడ్డును ఆర్‌అండ్‌బిలో కలపాలన్నారు. ఈ ఏడాది విద్యాసంవత్సరం 4 నెలలు గడిచినా పాఠ్యపుస్తకాల కొరత తీవ్రంగా ఉందని వారు ముఖ్యమంత్రికి తెలిపారు. ఇందుకు స్పందించిన సిఎం జగన్‌మోహ న్‌రెడ్డి సమస్యను పరిష్కరిస్తా మని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# గులాబి రంగు పురుగు నివారణకు లింగాకర్షక బట్టలే శరణ్యం



సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

**నందికొట్కూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** గులాబి రంగు పురుగు నివారణకు లింగాకర్షక బట్టలే శరణ్యమని శాస్త్రవేత్త మరియు కో-ఆర్డినేటర్ డాక్టరు.ఎ.రామక్రిష్ణారావు అన్నారు. శుక్రవారం స్థానిక ఆత్మభవన్‌లో జిల్లా ఏరువాక కేంద్రం కర్నూలు ఆధ్వర్యంలో మండల స్థాయి రైతులకు పత్తి పంటలో సమగ్ర సస్య రక్షణ మరియు సమగ్ర పోషక యాజమాన్యంపై రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు పత్తిలో ఆశించే రసం పీల్చే పురుగుల నివారణకు పసుపు నీలి రంగు జిగురు అట్టలు ఎకరానికి 50చొప్పున విత్తిన 20 రోజులకు పొలంలో పెట్టుకోవాలని, 35 రోజుల తరువాత వేప నూనే ఎకరానికి 500 మి.లీ. పిచికారి చేసుకోవాలని, పత్తి పంట విత్తిన 45 రోజుల నుండి గులాబి రంగు పురుగు ఉనికిని గమనించడానికి ఎకరాకు 4 లింగార్షక బుట్టలను అమర్చి వరుసగా బుట్టలలో మూడు రోజులు రోజుకు 8 రెక్కల పురుగులు పడటం గమనించినట్లైతే వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. పత్తి పంట విత్తిన 45 రోజుల నుండి గులాబిరంగు పురుగు నివారణకుగాను ఎకరానికి 10 లింగాకర్షక బుట్టలను పొలంలో పెట్టాలి, దీని వల్ల మగ గులాబి రంగు రెక్కల పురుగులు ఎక్కువ సంఖ్యలో లింగాకర్షక బుట్టలో పడడం వలన ప్రత్యుత్పత్తిని ఎక్కువ కాకుండా నివారించ వచ్చునన్నారు. అవసరాన్ని బట్టి రసాయనిక పురుగు మందులైన క్వినాల్‌ఫాస్ 25ఇ.సి. 2.5మి.లీ, లేదా క్లోరిపైరిపాస్ 20 ఇ.సి., 2.5మి.లీ లేదా ప్రొఫెనోఫాస్ 5.0 ఇ.సి, 2మి.లీ.లేదా థయోడికార్బ్ 75 ఢబ్ల్యూ.పి.1.5గ్రా. ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. పంట ఆఖరి దశ కాలంలో ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే సింథటిక్ పైరిత్రాయిడ్ మందులైన సైపర్మెత్రిన్ 25 ఇ.సి. 1.0 మి.లీ.లేదా లామ్డా సైహాలోత్రైన్ 5.0ఇ.సి. 1.0 మి.లీ బైఫెనిత్రిన్ 10ఇ.సి.2మి.లీ.చొప్పున ఒక లీటరు నీటికి కలిపి చేసుకోవాలని తెలిపారు. రైతులకు ఎరువులు కలుపు యాజమాన్యం గురించి డా.పి.సుజాతమ్మ తెలిపారు. పరిశోధన మరియు విస్తరణ పలితాలు వివిధ ప్రచారమాధ్యమాల ద్వారా రైతులకు అందజేస్తున్నట్లుగా డాక్టరు.ప్రసాద్‌బాబు తెలిపారు. యం.పి.పి. మురళీకృష్ణారెడ్డి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు, శనగ విత్తన పంపిణి, వ్యవసాయ యాంత్రీకరణ వ్యక్తుల పరంగా ఇవ్వాలని చర్చించారు. మొక్కజొన్న కోత దశలో వున్నందున టార్పాలిన్లు త్వరిత గతిన ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఏ.ఓ.బి.శ్రావణి, ఎం.ఇ.ఓ.లు, రైతులు పాల్గొన్నారు.

# పంటనమోదు తనిఖీ

**పత్తికొండ, అక్టోబరు 14, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పంటనమోదును జిల్లా వ్యవసాయ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. జిల్లా వ్యవసాయాధికారిణి పిఎల్ వరలక్ష్మి, వ్యవసాయ కమీషనరేట్ గుంటూరు వ్యవసాయ సహాయ సంచాలకులు డి ప్రవీణ్, డిఆర్‌సి వెంకటేశ్వర్లు, వ్యవసాయ సహాయ సంచాలకులు మండల కేంద్రమైన పత్తికొండతో పాటు మండల పరిధిలోని జూటూరు గ్రామాల్లో పంటనమోదుపై తనిఖీ చేసి రైతు యొక్క సాగు వివరాలు మరియు పంటల నీటి సదుపాయంపై తనిఖీ చేసి పంటపొలాను సందర్శించడం జరిగింది. మండలంలో 320రికార్డులు తనిఖీ చేయవలసినదిగా రికార్డులను పంపించడం జరిగినది వీటిపై వ్యవసాయ మరియు రెవెన్యూ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించి తనిఖీ గురించి సవివివరంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పత్తికొండ వ్యవసాయ సంచాలకులు మోహన్ విజయకుమార్, ఏఓ వెంకటరాముడు, టెక్నికల్ ఏఓ రాఘవేందర్, టెక్నికల్ సిబ్బంది, రైతు భరోసా సిబ్బంది, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

# రోడ్లు వేయలేకపోతే కరోనాలో లాగ లాక్‌డౌన్ ప్రకటించండి

**కర్నూలు మున్సిపాలిటి, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** కర్నూలు ముఖద్వారాలో బళ్లారి చౌరస్తా, ప్రధాన రోడ్లపై మరమ్మత్తులు చేయడాన్ని నిరసిస్తు పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేపు పుల్లారెడ్డి, లక్ష్మన్నలు మాట్లాడుతూ ప్రధాన రోడ్లపై పనికిరాని మట్టి, పాతరాళ్ళతో మరమ్మత్తులు ఎలాచేస్తారని ప్రశ్నించారు. వర్షం వస్తే అడుగుతీసి అడుగు వేయలేక రోజు వందల మంది ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రోజు రోజుకు ట్రాఫిక్ పెరిగిపోతుంది. దీనికి తగ్గట్టుగా రోడ్ల విస్తరణ జరగలేదు. రోడ్ల వేయడం చేతకాపోతే రాష్ట్ర ప్రభుత్వం కరోనాలో లాగ లాక్‌డౌన్ ప్రకటించి రహదారుల రాకపోకలపై నిషేధంపెట్టి పన్ను వసూళ్లు మానుకోవాలన్నారు. వెంటనే రోడ్ల విస్తరణతో పాటు రోడ్ల మరమ్మతు_లు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు శ్రీనివాసరెడ్డి, హరి, రమణగౌడ్, సుధాకర్, శిఖామణి, వర్మ, విజయ్, శ్రీను, విశ్వనాథ్ తిరుపాల్‌తో పాటు ఆటోకార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భూసేకరణ వేగవంతం : ఆర్డీఓ



తహాశీల్దార్‌తో మాట్లాడుతున్న ఆర్డీఓ దాసు

**జూపాడుబంగ్లా , అక్టోబర్ 14 ప్రభాతవార్త :** జాతీయ రహదారి 340 సి నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియలో వేగం పెంచాలని, నిర్ణిత గడువులోగా సంబందిత యాజమాన్యానికి భూమి అప్పగించాలని ఆత్మకూరు ఆర్డీఓ దాసు తహాశీల్ధార్‌ను ఆదేశించారు. జూపాడు బంగ్లాలోని తహాశీల్ధార్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ రహదారి నిర్మాణానికి సంబందించిన భూసేకరణ ప్రక్రియపై సమీక్షించారు. ఇప్పటి వరకు ఎంత భూసేకరణ జరిగింది..ఇంకా ఎంత జరగాల్సి ఉంది..తదితర అంశాలపై తహాశీల్ధార్‌ను ఆరా తీశారు. తర్తూరు గ్రామానికి చెందిన 10 మంది రైతులు జాతీయ రహాదారి నిర్మాణానికి భూములు ఇచ్చేది లేదని ఆర్డీఓకు తేల్చి చెప్పారు. భూములకు సంబందించిన ధర ముందే చెప్పితేనే భూములు ఇస్తామని ఆర్డీఓకు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్ధార్ పుల్లయ్య యాదవ్, డిప్యూటీ తహాశీల్ధార్ చంద్రశేఖర్, ఆర్ఐలు నాగన్న, శ్రీరంగారెడ్డి, ఏఎస్ఓ హనుమంతు, విఆర్ఓలు పాల్గొన్నారు.

# సాయి యువసేన సంస్థ సేవలు మరువలేనివి



నిరుపేదలకు భోజనాలు పెడుతున్న దృశ్యం

**నంద్యాల హాస్పటల్, అక్టోబర్ 14, ప్రభాత వార్త:** సేవాకార్యక్రమాల్లో సాయి యువసేన సర్వీస్ సంస్థ సేవలు మరువలేనివన్నారు. శుక్రవారం మధుసూధన్‌రావు ఫంక్షన్ హాల్‌లో 70 మందికి బోజనాలు మిగలడంతో సాయి యువసేన సర్వీస్ సంస్థను సంప్రదించగా వారు ప్రభుత్వాసుపత్రిలోని నిరుపేదలకు, అంటెండర్లకు తదితర ప్రాంతాల్లో భోజనాలు పంపిణి చేయడం జరిగింది. కార్యక్రమంలో సంస్థ ప్రసిడెంట్ రవి, సలహాదారులు ఫిరోజ్, చెన్నయ్య, మురళీ పాల్గొన్నారు. సంస్థ ప్రసిడెంట్ రవి మాట్లడుతూ మా సంస్థల ద్వారా భోజనాలు మాత్రమే కాకుండా నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణి, రక్తదానం, వృద్దులను అనాధశ్రమంలో చేర్పించడం వంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# కేసుల సత్వర పరిష్కారానికి లోక్‌అదాలత్



కక్షదారులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ

**తుగ్గలి, అక్టోబరు 14, ప్రభాతవార్త :** కేసుల సత్వర పరిష్కారానికి లోక్‌అదాలత్ మంచి వేదిక అని జొన్నగిరి ఎస్ఐ రామాంజనేయులు అన్నారు. జొన్నగిరి పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఎస్ఐ నవంబరు 12న జరగబోయే నేషనల్ మెగా లోక్ అదాలత్‌పై పలు కేసులకు సంబంధించిన కక్షదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్ఐ రామాంజనేయులు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ కక్షదారులకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. రాజీద్వార పరిష్కరించదగ్గ కేసులన్నింటికి ఇరుపక్షాల పరస్పరం ఒప్పందంతోనే పరిష్కార మార్గం చూపుతామన్నారు. లోక్ అదాలత్‌ను ఆశ్రయించేందుకు ఒక్క రూపాయి చెల్లించనవసరం లేదని ఉచితంగానే కేసులను పరిష్కరించుకోవచ్చునని నవంబరు 12న న్యాయవ్యవస్థ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని కక్షదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సోమ్లానాయక్, కానిస్టేబుల్ మదన్, చిట్టిబాబు, నాగేంద్రబాబు, మోహన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# వర్షాలకు నీటిలో చిక్కుకున్న పలు ప్రాంతాలు



నీటి కుంటలుగా మారిన పలు ప్రాంతాలను సందర్శించిన

**కర్నూలు న్యూసిటి, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** వర్షాలకు పలు ప్రాంతాలు నీటితో కుంటల్లా మారాయి. తెలుగుదేశం బిసిసెల్ మహిళా అధ్యక్షురాలు అశలత, కర్నూలు టౌన్ సెక్రటరీ చంద్రకళ భాయ్‌మాట్లాడుతూ ప్రభుత్వం వర్షంలో చిక్కుకున్న ఇండ్లన్నింటికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఇందులో భాగంగా కర్నూలులో నీటి మునిగిన కొన్ని ప్రాంతాలను వారు సందర్శించారు. తక్షణమే శానిటేషన్, బ్లీచింగ్ పౌడర్ చల్లించి ఎటువంటి అంటువ్యాధులు, జబ్బులు రాకుండా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి కావాల్సిన సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# 'బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు- ఎస్ఐ'



**కొలిమిగుండ్ల, అక్టోబరు 14, ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణపై కఠిన చర్యలు చేపడతామని కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని గొర్విమానుపల్లె గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వెంకటేష్‌నాయక్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపారు. అతని వద్ద నుండి 38మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకోని అరెస్ట్ చేసి, రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. అక్రమంగా బెల్ట్ షాపులు, నాటుసారా విక్రయాలపై కఠినంగా వ్యవహరిస్తామని ఎస్ఐ రమేష్‌రెడ్డి హెచ్చరించారు.

# అవశ్యవిద్యాలయం అకస్మిక తనిఖీ



రిజిష్టర్లను తనిఖీచేస్తున్న అలెస్కో ఎస్ఎస్ దృశ్యం

**నంద్యాల హాస్పటల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** స్టార్‌సొసైటి ద్వారా నందమూరినగర్‌లో నిర్వహించ బడుతున్న నేతాజి సుభాష్‌చంద్ర బోష్ అవశ్య విద్యాలయాన్ని కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాల ప్రత్యామ్నాయ పాఠశాలల కో-ఆర్డినేటర్ (అలెస్కో) గోపినాథ్ సమగ్ర శిక్ష కర్నూలు అకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్బ ంగా పలు రిజిష్టర్‌లను, హాజరును పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బుడగజంగాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనాత్మకంగా నిర్వహించబడుతున్న ఈ పాఠశాల బడిబయటి పిల్లలను, బిక్షమెత్తుకొను పిల్లలను, వీధి బాలలను చేర్చుకొని వారికి మంచి విద్యతో పాటు ఆటపాట లు, టైలరింగ్, అల్లికలు మొదలగువాటిని భోజనవసతులు కల్పించి వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని నిర్వాహకులకు సూచించారు. ఈకార్య క్రమంలో హాస్టల్‌వార్డన్ లక్ష్మీదేవి, సుబ్బరాయుడు, రేవతి, జ్యోతి, రాజేశ్వరమ్మ, ఎస్ఐపి రాజులు పాల్గొన్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల మీద చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న మనోహర్ యాదవ్

**ఆలూరు రూరల్, అక్టోబరు 14, ప్రభాతవార్త :** ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల మీద చర్యలు తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ తాలుక ప్రధాన కార్యదర్శి మనోహర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. ప్రభుత్వమే పాఠ్య పుస్తకాలు సరఫరా చేస్తామని చెప్పినా వినకుండ అక్రమంగా పాఠ్యపుస్తకాలు అధిక ధరలకు అమ్ముతున్నారన్నారు. పాఠశాల ఆవరణంలో కనీస మౌలిక సదుపాయాలు కూడ కల్పించడం లేదన్నారు. అనుమతి లేకుండ స్కూల్ బస్సులను నడుపుతున్నారు. ఈ బస్సులలో అధిక మొత్తంలో విద్యార్థులను పాఠశాలకు తీసుకొచ్చి తీసుకెళుతున్నారన్నారు. ప్రమాదవశాత్తు ఏమైన జరిగినట్లయితే తీవ్ర స్థాయిలో భాదపడాల్సి వస్తుందన్నారు. కొన్ని పాఠశాలలకు కనీసం ఆటస్థలం లేదని కమర్షియల్ బిల్డింగ్‌లో పాఠాలు భోదిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించినటువంటి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేయాలని వారు అధికారులను కోరారు. లేనిపక్షంలో టిఎన్ఎస్ఎఫ్ ఆద్వర్యంలో ఉద్యమాలకు సిద్దమవుతామని హెచ్చరించారు.

# జడ్‌పిటిసిని ఆత్మీయంగా పలకరించిన సిఎం



సిఎం జగన్‌తో జడ్‌పిటిసి విరుపాక్షి

**చిప్పగిరి, అక్టోబరు 14, ప్రభాతవార్త :** చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షిని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆత్మీయ పలకరింపుతో మాట్లాడి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని పేర్కొన్నట్లు జడ్‌పిటిసి విరుపాక్షి శుక్రవారం ప్రభాతవార్తతో పేర్కొన్నారు. ఈ సందర్బంగా జడ్‌పిటిసి విరుపాక్షి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో విజయవాడలోని తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా హాజరైన తనను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆత్మీయ పలకరింపుతో ఆప్యాయంగా మాట్లాడుతూ వైసిపి పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండ కృషి చేయాలని పేర్కొన్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా జడ్‌పిటిసి విరుపాక్షి నియోజకవర్గ, మండలంలోని సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. హంద్రీనీవా కాలువ నుండి చిప్పగిరికి తూము ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరినట్లు తెలిపారు. అలాగే గ్రామాల్లో రోడ్లు తదితర అంశాలను కూడా సిఎం దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. సిఎం జగ్‌పిటిసి విరుపాక్షి చెప్పిన సమస్యలకు సానుకూలంగా స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తామన్నారని ప్లేర్కొన్నారు. సిఎం జగన్ అధికారంలోకి వచ్చాక అన్ని కులాల వారికి సమన్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# 17న జరిగే కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

**కర్నూలురూరల్, అక్టోబర్14, ప్రభాతవార్త:** ఆరు లైన్ల రోడ్డు కోసం అలాగే 340సీ బైపాస్ రోడ్డు కోసం భూములు ఇస్తున్న రైతులకు న్యాయపరమైన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరిగే కలెక్టర్ కార్యాలయ ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ బాధిత రైతులకు పిలుపునిచ్చారు. శుక్రవారం కల్లూరు మండలం పందిపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బాధితుల ఆధ్వర్యంలో జీపుజాతరను రామకృష్ణ ప్రారంభించారు. జీపుజాతర ప్రారంభం సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సూరత్ నుండి చెన్నై వరకు నిర్మిస్తున్న ఆరులైన్ల రోడ్డు కోసం కర్నూలు మండలం దిన్నెదేవరపాడు మొదలుకుని కల్లూరు మండలంలోని కొన్ని గ్రామాలను కలుపుతూ ఈ ఆరులైన్ల జాతీయ రహదారి వెలుతుందని అలాగే కర్నూలు మండలంలోని బి తాండ్రపాడు గ్రామం నుండి గార్గేయపురం గ్రామం వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం కొరకు ఐదు గ్రామాలలో 150ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరిస్తుందని ఈ భూముల్లో ఇళ్ల నిర్మాణం కోసం వేసిన వెంచర్లు కూడా ఉన్నాయని ప్రజలు ఎక్కువగా పైస పైసా కూడబెట్టి ప్లాట్లు కొనుగోలు చేసినవారు ఉన్నారని ప్రస్తుతం ఎకరా మార్కెట్ ధర ప్రకారం రూ.3కోట్ల నుండి రూ.4కోట్లు చేస్తుందని అలాగే ఈ భూముల్లో సంవత్సరానికి రెండు లేదా మూడు పంటలు పండించుకునే సౌకర్యం ఉందని ఇటువంటి భూములకు సరైనటువంటి ధర కట్టకుండా ఇచ్చింది తీసుకోవాలని అధికారులు చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. భూసేకరణ చట్టం అమలు ప్రక్రియ ఏమాత్రం పాటించలేదని ఆయన అన్నారు. ఎకరా భూమికి ఎంత నష్టపరిహారం ఇస్తున్నారు ప్లాట్లు కోల్పోయిన వారికి ఎంత నష్టపరిహారం ఇస్తున్నారు రోడ్డుకు సంబంధించిన రూట్ మ్యాప్ ఇవ్వడం వంటి విషయాలు రైతులకు తెలియజెప్పకుండా రైతులను తహసీల్దార్ కార్యాలయానికి పిలిపించుకుని వారిని భయభ్రాంతులకు గురిచేసి సంతకాలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు. కోట్లు విలువచేసే భూములకు సంవత్సరంలో రెండు లేదా మూడు పంటలు పండే భూములకు రూ.12.50 లక్షలు మరికొన్ని చోట్ల కేవలం రూ.7లక్షలు మాత్రమే ఇస్తున్నారని ఆయన అన్నారు. ఈ అన్యాయాన్ని ఎదిరించడానికి బాధిత రైతులందరూ ఐక్యమై ఈనెల 17న కలెక్టర్ కారా ్యలయం ముందు జరిగే ధర్నాకు పెద్దఎత్తున తరలివచ్చి అధికారులకు బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. ఈ జీపుజాతరలో బాధిత రైతులు వెంకటయ్య, చెన్నప్ప, ఈశ్వరయ్య, రాఘవేంద్రలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఐదుమందికి గాయాలు

**మహానంది, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** మహానంది మండలం శ్రీనగరం సమీపంలోని జమాలయ్య దర్గాకు వెళ్లె దారి వద్ద రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో ఐదుమంది గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ నాగార్జున్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం నంద్యాలఅసుపత్రికి తరలించారు. వారిలో ఒకరికి తీవ్రగాయాలు అయినట్లు తెలిపారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాల అకస్మిక తనిఖీ

**మహానంది, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** మహానందిలోని గిరిజన అశ్రమ పాఠశాలను ట్రైనింగ్ డిపిడబ్ల్యుఓ ఓ వెంకటశివప్రసాద్ అకస్మికంగా తనిఖీచేశారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం అంబమ్మతో మాట్లాడి పాఠశాలలో మౌలిక వసతులపై అరాతీశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, డార్మింట్రి సదుపాయం లేనందున పిల్లలు క్లాసురూంలోనే పడుకుంటున్నారని వారి దృష్టికి తెచ్చారు. విద్యార్థుల యొక్క భోజన వసతి గదులను పాఠశాలలోని పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతి కోసం సహకార సంఘాలు పనిచేయాలి

## - ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లెరూరల్, అక్టోబర్14, ప్రభాత వార్త:** జిల్లా సహకార కేంద్ర బ్యాంకుకు అనుబంధంగా గ్రామాల్లో సహకార సొసైటీలు రైతులకు ఎంతో ఉపయుక్తంగా పనిచేస్తున్నాయని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. బనగానపల్లె పట్టణంలోని భానుముక్కల సహకార సంఘం వద్ద రూ.13లక్షలతో నిర్మించిన స్ట్రాంగ్‌రూమ్ గదిని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కేడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ మహాలక్ష్మి మరియు జిల్లా అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ రైతులు భూమి అభివృద్ధికి పెట్టుబడుల కోసం ప్రైవేట్ రుణాలు పొంది ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని తెలిపారు. సహకార సంఘాల ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు పొందాలని ఆయన సూచించారు. సొసైటీలో అవసరమైన సమయాలలో బంగారు తాకట్టుపెట్టుకుని అతి తక్కువ వడ్డీకి వ్యవసాయ రుణాలు పొందవచ్చని తెలిపారు. రైతులు తాము తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తూ సొసైటీ అభివృద్ధికి తోడ్పాడాలన్నారు. సొసైటీ నిర్వాహకులు కూడా రైతులకు సహాయకారులుగా ఉండాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా రైతుల సంక్షేమం కోసమే సిబ్బంది పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే కేడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ మహాలక్ష్మి మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా గోల్డ్‌లోన్లు రైతులకు చేయూతనిచ్చేందుకు సహకార పరపతి సంఘాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. బంగారు ఆభరణాలను దాచి ఉంచేందుకు బనగానపల్లెలో స్ట్రాంగ్‌రూమ్‌ను ప్రారంభించి సొసైటీ ద్వారా తక్కువ వడ్డీతో బంగారు ఆభరణాల పై రుణాలను పొందవచ్చని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులు కోరితే వారికి లాకర్ సౌకర్యం కూడా కల్పిస్తామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి వెంకటకృష్ణ, నాబార్డు డీడీఎం పార్థివ, ఓఎస్‌డీ విజయ్‌కుమార్, కేడీసీసీ బ్యాంకు సీఈవో రామాంజనేయులు, కేడీసీసీ జీఎం శివలీల, భానుముక్కల సొసైటీ సీఈవో అబ్దుల్ మునాఫ్, భానుముక్కల సహకార సంఘం చైర్మెన్ నీలి శ్రీనివాసులు, పట్టణ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ దీవెనమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సీడీ శనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న కమిటీ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి

**ఆస్పరి, అక్టోబరు 14, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రబీ సీజన్‌లో సబ్సీడీపై అందించే శనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సలహ కమిటీ చైర్మన్ డి కోటకొండ రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలోని ఆర్‌బికె కేంద్రంలో వ్యవసాయ అధికారి మునెమ్మ అధ్యక్షతన సలహా మండలి కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం రైతులకు సబ్సీడీ శనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆస్పరి మండలానికి 1100క్వింటాళ్ల శనగ విత్తనాలు మంజూరయ్యాయన్నారు. ప్రస్తుతం 6048మంది రైతులు శనగ విత్తనాల కోసం రైతుభరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నందుకు 2807బ్యాగులు వచ్చాయన్నారు. శనగ విత్తనాలు కావాల్సిన రైతులు ఆయా గ్రామాల్లోని ఆర్‌బికె కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ప్రభుత్వం 25శాతం సబ్సీడీతో శనగ విత్తనాలు అందిస్తుందన్నారు. మార్కెట్ ధర రూ.6456లు క్వింటం ఉండగా సబ్సీడీ రూ.1614లు పోతే రూ.4842లు క్వింటానికి చెల్లించాలన్నారు. వైసిపి రైతు ప్రభుత్వమని రైతు సంక్షేమం కోసం సిఎం జగన్ ఎన్నో సబ్సీడీలతో కూడిన పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అనంతరం వ్యవసాయాధికారి మునెమ్మ మాట్లాడుతూ పంటనమోదు మండలంలో 85శాతం పూర్తయిందన్నారు. మిగిలిన 15శాతం ఈ నెల 16వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. రైతులు వారి పొలంలో వేసిన పంటను మాత్రమే నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి ఇందిరా, చిగిలి ఎంపిటిసి రాధాకృష్ణ, నాయకులు తిమ్మప్ప, ప్రకాష్ యాదవ్, నరసప్ప, శివారెడ్డి, ఎంపిఈఓలు ఏఏఓలు, రైతులు తదితరులున్నారు.

# గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అధార్ లోటు పాట్లను సరిచేసుకోండి - జిల్లా కలెక్టర్

**కర్నూలు విద్య, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** ప్రస్తుత పరిస్థితుల్లో అధార్ ప్రతిఒక్కరికి తప్పనిసరి అని గ్రామవార్డు సచివాలయల ద్వారా అధార్‌లో లోటుపాట్లు సవరణలకు సంబంధించి నాణ్యమైన సేవలు ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వర్‌రావు సిబ్బందిని అదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా పరిషత్ సిఇఓ నాసర రెడ్డి అధ్యక్షతన కరూ న్లు, నంద్యాల జిల్లాల గ్రామ వార్డు సచివాలయాలకు సంబంధించిన 186 మంది డిజిటల్ అసిస్టెంట్లు, వేల్ఫేర్ ఎడ్యూకేషన్, డేటా ప్రాససింగ్ సెక్రటరీలు, మీసేవా అపరేటర్లకు అధార్ లోటుపాట్ల సవరణలపై నిర్వహించిన వర్కుషాపుకు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈసందర బ్ంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధార్ కొత్తగా నమోదు, బయోమెట్రిక్, అబ్‌డేట్, మొబైల్‌ఫోన్, అడ్రస్, పేరుమార్పు, ఈమెయిల్ అడ్రస్ మార్పులు తదితర సవరణలకు సంబంధించిన సేవలను గ్రామ, వార్డు సచివాలయ ద్వారా అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈసమావేశంలో రాష్ట్రస్థాయి నుంచి అధార్ రీజనల్ సెంటర్ ప్రాజెక్టు మేనేజర్ షేక్ జావిద్, గ్రామవార్డు సచివాలయ రాష్ట్ర సమన్వయకర్త విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లచ్చమ్మ మృతికి సంతాపం తెలిపిన బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్, అక్టోబర్14, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పండ్లాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు శ్రీరాములు మాతృమూర్తి లచ్చమ్మ(90)శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందారెడ్డి గ్రామానికి చేరుకుని లచ్చమ్మ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈమె వెంట గడ్డం నాగేశ్వరరెడ్డి ఉన్నారు.

## చంద్రబాబు సిఎం కావాలని హజ్రత్ బాబా ఫక్రుద్దీన్ దర్గాలో ప్రార్థనలు



ప్రార్థనకు వెళ్తున్న గుడిసె క్రిష్ణమ్మ

**ఆదోని,అక్టోబరు 14,ప్రభాతవార్త :** అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రాష్ట్రాన్ని గట్టెక్కించి రాష్ట్ర ప్రజలను అప్పుల భారం నుండి కాపాడేందుకు నారా చంద్రబాబునాయుడు మరోసారి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని శుక్రవారం టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె క్రిష్ణమ్మ దేశంలో ప్రసిద్ధిగాంచిన అనంతపురం జిల్లాలోని పెనుగొండ హ్రజత్ బాబా ఫకృద్దీన్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న దుర్మార్గపు, అవినీతి,రౌడీయిజంతో కూడిన పరిపాలన అంతం కావాలని ఆయన దర్గాలోని హజరత్ బాబాను వేడుకున్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలంటే తిరిగి రాష్ట్రంలో చంద్రబాబు పరిపాలన రావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు,రాష్ట్ర నాయకులు విఎం గోపాల్, పట్టణ మైనార్టీ నాయకులు హుసేన్,బిటి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ మల్లికార్జున,వెంకటరామప్ప పాల్గొన్నారు.

## పండ్లతోటల పెంపకం ఉపాధిహామీపథకంలో చేపట్టవచు



పండ్లతోటలను పరిశీలిస్తున్న డ్వామా పిడి,ఏపిఓ ,ఇసి

**వెల్దుర్తి,అక్టోబర్14,ప్రభాతవార్త :** పండ్లతోటల పెంపకం ఉపాధిహామీ పథకంలో వంద శాతం సబ్సిడీతో చేపట్టవచ్చని డ్వామా పిడి బి.అమర్‌నాథ్‌రెడ్డి రైతులతో అన్నారు.వెల్దుర్తి గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధిహామీ కింద పెంచుతున్న పండ్లతోటలను ఆయన ఏపిఓ రాజునాయక్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు.ఈ పథకం సంరక్షణకు అయ్యే ఖర్చు వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు అందుతున్నాయా అని ఆయన రైతులను అడిగారు.రాబోవు ఆర్థికసంవత్సరంలో రైతులు పండ్లతోటల పెంపకానికి ముందుకు వచ్చి జీవన పరిస్థితులను మెరుగుపరచుకోవాలన్నారు.జగనన్న స్వచ్ఛ సంకల్పం(ఎస్‌డబ్ల్యూపిసి)కింద చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పిడి తనిఖీ చేశారు.పనిచేస్తున్న సిబ్బందిని వర్మీకంపోస్టు తయారు పద్ధతిని పరిశీలించారు.ఖాళీ స్థలంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడి మంచి వాతావరణాన్ని కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ రాజునాయక్,ఇంచార్జ్ ఇసి రాజశేఖర్,టిఏలు మాణిక్యం,రాజు,ఎఫ్‌ఏ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు



**బేతంచెర్ల,అక్టోబర్14,ప్రభాతవార్త:** బేతంచెర్ల నుండి కర్నూలు వెళ్ల రహదారిలోని వెంకటాపురం వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.వివరాల మేరకు మండల పరిధిలోని గోరుమానుకొండకు చెందిన మోహన్,శ్రీనివాసులు అనే రైతులు టమోట పండ్లను ఆటోలో కర్నూలు మార్కెట్‌కు తరలిస్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది.దీంతో రెండు వాహనాలు నుజ్జు నుజ్జు కాగా ఇరువురు రైతులకు తీవ్ర గాయాలయ్యాయి.చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## జాబ్‌మేళాలో 484మంది ఎంపిక



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె,అక్టోబర్14,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జిల్లా ఉపాధి కల్పన అధికారుల సహకారంతో మెగా జాబ్‌మేళాను నిర్వహించారు.ఈ జాబ్‌మేళాను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు.జిల్లా ఉపాధి కల్పన అధికారులు సోమశివారెడ్డి,పి.వి.ప్రతాప్‌రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలతాదేవి, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ఈ జాబ్‌మేళా ఉపయోగపడుతుందన్నారు.నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకుంటే ఆయా కంపెనీలు దూర ప్రాంతాల్లో ఉండడంతోపాటు ఇంటర్వ్యూలకు హాజరుకావాల్సి ఉంటుందన్నారు.దీంతో నిరుద్యోగ యువతకు డబ్బుతోపాటు సమయం వెచ్చించాల్సి ఉంటుందన్నారు.కాని ఈ జాబ్‌మేళాలో వివిధ కంపెనీలు ఒకే వేదికపైకి వచ్చి అర్హత ఉన్న వారిని ఎంపిక చేసుకోవడం జరుగుతుందన్నారు. కావునా ఇటువంటి జాబ్‌మేళాలలో నిరుద్యోగ యువత పాల్గొని ఉద్యోగాలు పొందడం సంతోషించదగ్గ విషయమన్నారు.అలాగే పి.వి.ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి స్థాయి నుంచి ఉన్నత స్థాయి చదవులు చదువుకున్నవారికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు 20కంపెనీలు ముందుకు వచ్చాయని ఈ మేళాకు 750మంది నిరుద్యోగులు హాజరయ్యారన్నారు.వారి వివిధ ధృవీకరణ పత్రాలను అధికారులు పరిశీలించి అందులో 484మందిని ఎంపిక చేసినట్లు ఆయన తెలియజేశారు.

## ప్రతిగడపకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే



సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

**బండిఆత్మకూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** గతంలో ఎన్నడు లేనివిధంగా ప్రతిగడపకు పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందని శ్రీశైలం నియోజకవర్గ శాసన సభ్యులు శిల్పాచక్రపాణిరెడ్డి అన్నారు. నారాయణపురం గ్రామంలో 36వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతిఇంటా సంక్షేమకాంతులు విల్లివిరుస్తున్నాయన్నారు. ప్రభుత్వం తరుపున మంజూరైన సంక్షేమ పథకాల గురించి లబ్దిదారులకు వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజాసంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తు పథకాలు అమలుచేస్తున్నారన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తు అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి కృషిచేస్తున్నారని తెలిపారు. ఇంకా ఏమైనా ప్రజాసమస్యలుంటే తెలుసుకొని పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రజాభిష్టానికి అనుగుణంగా పాలన సాగిస్తున్న జగనన్నకు అందరు మద్దతుగా ఉండాలన్నారు. గ్రామంలోని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి సిసి రోడ్లు నిర్మించాలని గృహాలు మంజూరు చేయాలని కోరారు. వెంటనే సంబంధిత అధికారులకు చెప్పి సమస్యను అమలయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని అదేశించారు. ఈకార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి,మండల కనీ ్వనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు కంపమల్ల చిన్న మద్దిలేటి, మాజీ సాగు నీటి సంఘం అధ్యక్షులు నందుగారి శివయ్య సర్పంచు ఎండురి సరిత, లింగారెడ్డి,కంపమల్ల మధు, గోడుగు నాగేశ్వర్‌రావు, పి పుల్లారెడ్డి, అనంతయ్య అయా గ్రామాల కార్యకర్తలు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రకు భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టం : ఎస్‌పి సిద్దార్థ్

– సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్

**మంత్రాలయం,అక్టోబర్ 14,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేస్తున్నట్లు జిల్లా ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ అన్నారు.శుక్రవారం స్థానిక అబోడే హోటల్‌లో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భగా ఎస్‌పి మాట్లాడుతూ ఈ భారత్ జోడో యాత్ర ఏపి రాష్ట్రం,కర్నూలు జిల్లాలోని ఆలూరు, ఆదోని,ఎమ్మిగనూరు,మంత్రాలయం,మాధవరం చెక్‌పోస్ట్ మీదుగా ఆంధ్రా-కర్ణాటక సరిహద్దు దాటే వరకు రాహుల్‌గాంధీ పాదయాత్రలో ఎటువంటి సంఘటనలు జరుగకుండా,ట్రాఫిక్ అంతరాయం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.హైవేలో రాకపోకలకు ఇబ్బంది లేకుండా అధికారులు పూర్తిస్థాయి చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో ఏఆర్ ఏఎస్‌పి నాగబాబు,ఆదోని ఆర్‌డిఓ రామకృష్ణారెడ్డి,డిఎస్‌పివినోద్‌కుమార్,సిఐలు భాస్కర్,లక్ష్మయ్య,ఆర్‌ఐలు, ఎస్‌ఐలు,ఇంటెలిజెన్స్,సిఆర్‌పిఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్రలో జిల్లా ప్రజలు పాల్గొనండి




**కర్నూలు క్రైమ్,అక్టోబర్,14,ప్రభాతవార్త ః-**దేశ ఐక్యతకు అవినీతి నిర్మూలనకు గాంధీ కుటుంబ వారసుడు దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరా గాంధీ మనువడు రాజీవ్ గాంధీ కుమారుడు భవిష్యత్తు ప్రధాని మన రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్రలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యం సుధాకర్ బాబు పిలుపునిచ్చారు.సెప్టెంబర్ 7వ తేదిన కన్యాకుమారి నుండి ప్రారంభమై పన్నెండు రాష్ట్రాలు రెండు కేంద్రపాలిత ప్రాంతాలు 3700 కీలో మీటర్ల పాదయాత్ర కొనసాగుతుందన్నారు. అక్టోబర్ 18వ తేదిన మంగళవారం ఉదయం 6 గం॥లకు మన రాష్ట్రం నందలి కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం క్షేత్ర గుడి ఆంజనేయస్వామి టెంపుల్ వద్ద నుండి పాదయాత్ర ప్రారంభమై ఆలూరు మీదుగా మణికుర్తి వరకు వస్తున్నట్లు తెలిపారు.19వ తేదిన చాది గ్రామం నుండి ఆదోని మీదుగా ఆరెకల్ గ్రామం వరకు 20వ తేది చెన్నాపురం క్రాస్ నుండి ఎమ్మిగనూరు మీదుగా కల్లుదేవకుంట గ్రామం వరకు 21వ తేది మంత్రాలయం గుడి సర్కిల్ నుండి మాధవరం బ్రిడ్జి వరకు ఉదయం 11గం॥లకు బ్రిడ్జి దాటి కర్నాటక రాష్ట్రంలోనికి ప్రవేశించును కనుక కర్నూలు జిల్లాలో జరిగే ఈ పాదయాత్రలో మేధావులు నాయకులు స్వచ్ఛంద సంస్థలు రైతులు రైతు కూలీలు కార్మీకులు కర్షకులు విద్యార్థులు నిరుద్యోగులు మహిళలు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని దేశ ఐక్యత కోసం చేసే పాదయాత్రలో మనమూ భాగస్వాములై పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యం సుధాకర్ బాబు ఒక పత్రికా ప్రకటనలో పిలుపునిచ్చారు.

## అసెంబ్లీలో ఎమ్మెల్సీ గళాన్ని వినిపిస్తాం

–ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం

–ఏపీటిపి 1938 రాష్ట్ర అధ్యక్షులు హృదయరాజు

**నంద్యాల విద్య,అక్టోబర్ 14, ప్రభాతవార్తః** ఉపాధ్యాయుల సమస్యల పరిస్కారమే ధ్యేయంగా పనిచేస్తు సమస్యలపై పోరాటం సాగిస్తున్న ఎపిటిఎఫ్ 1938 తరుపున ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీచేయుచున్న డా.అనిల్ వెంకట ప్రసాద్‌రెడ్డి ఉమ్మడి సంఘాల అభ్యర్థిగా గెలుపుకు కృషి చేస్తున్నామని ఎపిటిఎఫ్‌రాష్ట్ర అధ్యక్షులు జి హృదయరాజు పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన నంద్యాల్లో ఏపిటిఎఫ్ కార్యాలయంలో అధ్యక్షులు మాదవస్వామి అధ్యక్షతన రాష్ట్ర కార్యదర్శి నగరి శ్రీనివాసులు అధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యరంగంలో అధ్యాపకుడిగా ఉంటూ కరోనా సమయంలో వేలాది మంది ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఉచిత వైద్యసేవలు అందించిన సామాజిక సేవా దృక్పదం కలిగిన డాక్టర్ అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డి గెలుపుకు అందరం కలిసికట్టుగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఈనెల 16న కర్నూలులోని చెక్‌పోస్టు వద్ద మెగాసిరి ఫంక్షన్‌హాల్ నందు ప్రత్యేకసమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు ఇస్మాయిల్, గౌరవాధ్యక్షులు కమలాకర్‌రావు, మానపాటి రవి, ఎం పుల్లయ్య, అవుల మునిస్వామి, నగిరి వెంకటేశ్వర్లు, గోపాల్‌రావు, లింగమయ్య, వెంకటకృష్ణుడు, సుంకన్న, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ యూనవర్సిటీకి ఎన్టీఆర్ పేరునే కొనసాగించాలి ; టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి



మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి

**కౌతాళం, అక్టోబర్14, ప్రభాతవార్త ;** రాష్ట్రంలో ప్రభుత్వ భవనాలకు, విద్యాసంస్థలకు మహానీయుల పేర్లు మార్చిడి తప్పా వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదని టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి అధ్యక్షతన రిలే నిరాహార దీక్ష శిబిరం ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోలన కార్యక్రమాలు, రిలే దీక్షలు జరుగుతున్నాయన్నారు. హెల్త్ యూనివర్సిటీకి పేరు కొనసాగించే వరకు ఈ దీక్షలు కొనసాగుతాయన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి పేరు మార్చడం సరికాదన్నారు. తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన మహానేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు అని చెప్పారు. ప్రజలు ఆరాధ్యంగా భావిస్తున్నారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి నెలకొల్పిన యూనివర్సిటీకి పేరు మార్చడం సిగ్గుచేటన్నారు. ఈ దీక్షల్లో మండల కన్వీనర్ గోతులదొడ్డి ఉలిగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతిరాజు, జిల్లా కార్యదర్శి కొట్రేష్‌గౌడ్, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్‌నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్‌రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు టిప్పుసుల్తాన్, తిప్పలదొడ్డి నీలకంఠరెడ్డి, తెలుగు యువత నాయకులు సతీష్‌నాయుడు, డాక్టర్ రాజానంద్, ఎరిగేరి రామలింగ, కురువ వీరేష్, రమేష్‌గౌడ్, దొడ్డనగౌడ్, నవీన్‌గౌడ్, మైనార్టీ జిల్లా కార్యదర్శి అబ్దుల్‌రహమాన్, ఐటీడీపీ ఉపాధ్యక్షులు మంజునాథ్, బీసీసాధికార రాష్ట్ర సభ్యులు సిద్దు, ఉరుకుంద సర్పంచ్ సురేంద్ర, కాత్రికి మాజీ సర్పంచ్ చంద్ర, బంగారయ్య, తెలుగు యువత రామంజి, ఉమేష్, గొట్టయ్య, టీఎన్ఎస్ఎఫ రామచంద్ర, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు అక్రమ మద్యం విక్రేతలు అరెస్ట్

**బేతంచెర్ల,అక్టోబర్14,ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న నలుగురిని శుక్రవారం అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.వివరాల మేరకు బేతంచెర్ల పట్టణంలోని దుర్గాపేటకు చెందిన శివ,మోరె చిన్న వెంకటరాముడులు అక్రమ మద్యం విక్రయిస్తుండగా అరెస్ట్‌చేసి వారి వద్ద నుండి 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్‌ఐ లింగమయ్య తెలిపారు.అలాగే ఆర్ఎస్ రంగాపురంలో మహబూబ్ బాషా అక్రమ మద్యం విక్రయిస్తుండగా అరెస్ట్‌చేసి 15మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ బాలాజీసింగ్ తెలిపారు.బుగ్గానిపల్లె తండాలో మూలం రమేష్ అనే వ్యక్తి అక్రమ మద్యం విక్రయిస్తుండగా అరెస్ట్‌చేసి 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ ఎం.వి.రమణ తెలిపారు.వీరందరి పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## ప్రజాసమస్యల పరిష్కారం కోసమే గడపగడపకు మనప్రభుత్వ కార్యక్రమం



**పాములపాడు,అక్టోబరు14, ప్రభాతవార్త :** ప్రజాసమస్యల పరిష్కారం కోసమే రాష్ట్రప్రభుత్వం గడపగడపకు మనప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఏ తొగూరు ఆర్థర్ తెలిపారు.శుక్రవారం బానుముక్కల గ్రామపరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి ఎంఎల్ఏ ప్రజాసమస్యలను అడిగి తెలుసుకొన్నారు.ఎంఎల్ఏ మాట్లాడుతూ వైయస్ ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో ఎక్కడా లేని విధంగా పరిపాలన వికేంద్రికరణ చేపట్టి సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలను తీసుకవచ్చినట్లు తెలిపారు.రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను సమగ్ర అభివృద్ధి పరిచేందుకు మూడు రాజధానుల ఏర్పాటు జరుగుతుందని ఎంఎల్ఏ తెలిపారు.ఇంటిస్థలాల మంజూరు,రేషన్‌కార్డుల మంజూరుకొరకు గ్రామస్థులు ఎంఎల్ఏకు వినతులు అందచేశారు.

## జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పక్షపాతి

- ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి



**అవుకు, అక్టోబర్14,ప్రభాతవార్త:** అవుకు మండలంలోని మండల పరిషత్ ఆవరణంలోని రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పక్షపాతి అని ఆయన తెలియజేశారు.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి రైతుల కోసం రైతుభరోసా,పంటనష్టం,క్రాప్‌లోన్ లాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ఆయన తెలియజేశారు.అలాగే రైతులు క్షేమంగా ఉంటే అది పార్టీకి క్షేమమని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వం రైతులకు 25శాతం సబ్సిడీతో శనగ విత్తనాలను పంపిణీ చేస్తుందని వీటిని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి రైతులకు తెలియజేశారు. ఇప్పటి వరకు మండలానికి 1200క్వింటాళ్ల శనగలు మంజూరయ్యాయని వాటిని ఆయా రైతు భరోసా కేంద్రాలకు పంపించడం జరిగిందని అవసరమైన రైతులు రైతుభరోసా కేంద్రాలకు వెళ్లి కొనుగోలు చేసుకోవాలని ఆయన తెలియజేశారు.ఒక క్వింటా శనగ విత్తనాల ధర రూ.6456లు కాగా ప్రభుత్వం సబ్సిడీ రూ.1614లు చెల్లిస్తుందని తెలియజేశారు.రైతులు చెల్లించాల్సిన ధర రూ.4,842లని ఈ సందర్భంగా తెలియజేశారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఈ.ప్రసాదరావు, ఎంపిడివో ఆజామ్‌ఖాన్,మండల ఉపాధ్యక్షులు రామప్ప,వ్యవసాయ సహాయకులు సింధియా,నరసింహారెడ్డి,రైతులు మరియు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్స్ పంపిణీ



ఫోన్లు అందిస్తున్న ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ సావిత్రి దేవి

**పత్తికొండ,అక్టోబర్14,ప్రభాతవార్త:** పత్తికొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ సావిత్రిదేవి శుక్రవారం అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సావిత్రిదేవి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేసిన మొబైల్స్‌ను ఉపయోగించి ప్రభుత్వం అడిగిన సమాచారాన్ని యాప్‌లో అప్‌లోడ్ చేసి దానికి సంబంధించిన అధికారులకు పంపించాలని ఆమె సూచించారు.దాదాపు 329 సెల్‌ఫోన్లు పంపిణీ చేసినట్లు ఆమె తెలియజేశారు.ప్రతి సెల్‌ఫోన్‌కు ఐడియా నంబర్ కేటాయించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సౌభాగ్య,విజయలక్ష్మి,సుచిత్ర, వినోద్,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాల తనిఖీ



**వెల్దుర్తి,అక్టోబర్14,ప్రభాతవార్త :** మండలంలోని చెరుకులపాడు,కోసనాపల్లి గ్రామాల్లో వారి స్వస్థలాల వద్ద నిర్మాణాలు చేస్తున్న వైఎస్సార్ పక్కా ఇళ్లను శుక్రవారం హౌసింగ్ ఇఇ నాగరాజు,డిఇఇ గురుప్రసాద్‌లు తనిఖీ చేశారు.వివిధ స్టేజీలలో ఉన్నటువంటి ఇళ్లను పరిశీలించి లబ్దిదారులతో వారు మాట్లాడుతూ సకాలంలో బిల్లులు చెల్లింపులు జరుగుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జగనన్న కాలనీలోని లే అవుట్‌లను సైతం వారు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఇ అరవింద్,వర్క్‌ఇన్‌స్పెక్టర్లు గిడ్డప్ప,యాసిన్,ఇంజనీర్ అసిస్టెంట్లు తేజ శ్రీ ,హౌసింగ్ సిబ్బంది లోకేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు 5వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి




మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి భాస్కర్

**ఆదోని,అక్టోబరు 14,ప్రభాతవార్త :** నవంబరు 2,3వ తేదీల్లో ఎమ్మిగనూరు పట్టణంలో జరుగు పిడిఎస్‌యు 5వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి కె భాస్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని భీమాస్ హాలు నందు డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున అధ్యక్షత వహించగా పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి కె భాస్కర్,జిల్లా ఉపాధ్యక్షులు బి మహేంద్రబాబులు మాట్లాడుతూ పిడిఎస్‌యు ఉద్యమ చరిత్రలో ఇప్పటికీ నాలుగు మహాసభలు జరిగాయన్నారు. 5వ జిల్లా మహాసభలు ఎమ్మిగనూరు పట్టణంలో జరుపుతున్నామన్నారు. ఈ బహిరంగ సభకు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీం ముఖ్యవక్తగా విచ్చేస్తున్నారని తెలిపారు. నవంబరు 3న ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు. ఈ సభకు రాయలసీమ ఉద్యమనేత భూమన్ చేత ప్రారంభ ఉపన్యాసం జరుగుతుందన్నారు. పిడిఎస్‌యు ఉద్యమ నిర్మాత,ఉస్మానియా అరుణతార జార్జిరెడ్డి పిడిఎస్‌యు ఆవిర్భావానికి బాటలు వేశాడన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విద్యారంగ వ్యతిరేక విధానాలపై భవిష్యత్తు కర్తవ్యాలను మహాసభల్లో రూపొందించుకుం టున్నట్లు వారు తెలిపారు. అలాగే రాష్ట్ర 21వ మహాసభ పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు నగరంలో నవంబరు 25,26,27వ తేదీల్లో జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి తిరుమలేష్,డివిజన్ కార్యదర్శి అఖండ,ఉపాధ్యక్షుడు రమణ,ప్రేమ్‌కుమార్, నరేష్,సురేష్,చిరంజీవి,మహేష్,లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## సహకార బ్యాంకులో లాకరు సౌకర్యము ప్రజలకు ఎంతో మేలు : కాటసాని



లాకరును ప్రారంభిస్తున్న యంయల్ఎ కాటసాని

**సంజామల(కోవెలకుంట్ల),అక్టోబరు 14,ప్రభాతవార్త :** జు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే సహకార బ్యాంకుల్లో కూడా లాకరు సౌకర్యము కల్పించడము అక్కడి ప్రజలకు ఎంతో మేలని యంయల్ఎ కాటసాని.రామిరెడ్డి అన్నారు. శుక్రవారము మండల కేంద్రమైన సంజామలల్లో ఉన్న సహకారము బ్యాంకు నందు చైర్మన్ గుండం సూర్యప్రకాశ్‌రెడ్డితో జిల్లా డిసిసిబి బ్యాంకు చైర్మన్ మహాలక్ష్మిలతో కలిసి సహకార బ్యాంకులో నూతనంగా ఏర్పాటు చేసిన లాకరును ప్రారంబించారు. ఈసందర్భముగా కాటసాని ,డిసిసిబి చైర్మన్‌లు మాట్లాడుతూ ఈసందర్భముగా ఉమ్మడి కర్నూలు జిల్లాఓ మొట్టమొదటి సారిగా రైతుల కోసం బంగారు అభరణాలపై తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తున్నామన్నారు. అలాగే ముఖ్యమంత్రి వైయస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రాదమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల అబివృద్ధికి ప్రాదాన్యత కల్పిస్తున్నారని చెప్పారు.వాణిజ్య బ్యాంకుల్లో అందించే సేవలన్నీ త్వరలో సహకార బ్యాంకుల్లో కూడా ప్రభుత్వం అమలుచేస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి నాయకులు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి రైతులను అదుకోవాలి



నీటమునిగిన పంట పొలాలను పరిశీలిస్తున్న బిసి

**కోవెలకుంట్ల, అక్టోబరు 14, ప్రభాతవార్త :** అదిక వర్షాలకు ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన పంటలన్నీ దెబ్బతిన్నాయని వారికి ప్రభుత్వం తక్షణమే సహాయం అందించాలని మాజీ యంయల్ఎ బిసి జనార్ధనరెడ్డి కోరారు. గత 15రోజులుగా నిత్యము కురుస్తున్న వర్షాలకు రైతులు సాగు చేసిన ఖరీఫ్ పంటు పూర్తిగా వర్షార్పణము అయ్యాయి. వీటిని శుక్రవారము బనగానపల్లె మాజీ యంయల్ఎ బిసి జనార్ధనరెడ్డి సంజామల మండలంలోని ఎగ్గోని గ్రామంలో పరిశీలించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ అదిక వర్షాల వల్ల రైతులతో పాటు కౌలు రైతులు తీవ్రంగా నష్ట పోయారని చెప్పారు.అయితే వర్షాలకు రైతులు సర్వం కోల్పోయిన కూడా వ్యవసాయ శాఖ అదికారులు అటు వైపు తొక్కి చూడలేదని అన్నారు.అదికారులు తక్షణమే పంట పొలాలను పరిశీలించి నష్టము అంచనాలు పంపి రైతులను అదుకోవాల్సిన అవసరము ఎంతైన ఉందని చెప్పారు. ఈయన వెంట కోవెలకుంట్ల మార్కెట్ యాడు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి పొట్టిపాటి సుబ్బారెడ్డి, ఎగ్గోని తెలుగు దేశం నాయకులు, గుల్లదుర్తి శ్రీనివాసరెడ్డి రవికుమారురెడ్డి,నియోజక వర్గ వాణిజ్య సెక్రటరీ వల్లంపాడు ఉపసర్పసంచు గార్లపాటి జగదీశ్వరరెడ్డి లింగాలనాయుడు, సంజామల మండల తెలుగు దేశం నాయకులు మద్దిలేటి, శేఖరు తదితరులు పాల్గొన్నారు.

## కమీషన్‌లకు కక్కుర్తి పడ్డారు

- మాజీ ఎమ్మెల్యే బీవీ

**గోనెగండ్ల అక్టోబరు 14 ప్రభాతవార్త :** గాజులదిన్నె ప్రాజెక్టు కట్ట మీటరు ఎత్తు పెంచడంలో జరుగుతున్న పనులలో కమీషన్‌ల కోసం వైసీపీ నాయకులు,అధికారులు కక్కుర్తి పడ్డారని మాజీ ఎమ్మెల్యే టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు.శుక్రవారం ఐరన్‌బండ గ్రామాన్ని ఆయన సందర్శించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ముందుస్తు ఆలోచన లేకుండా జీడీపీ కట్ట ఎత్తు పెంచడం చేస్తుందన్నారు.అధికారులు ఇప్పటికే జీడీపీలో 377 మీటర్లకు నీరు పెడితే ఎగువప్రాంతంలో ఆయకట్టు దాదాపు 150 ఎకరాలు మునుగుతుంది.ఇక ఒక మీటరు ఎత్తు పెంచితే ఇక గ్రామాలు మునిగి పోతాయన్నారు.ప్రస్తుతం జరిగిన పనులు నాశిరకంగా ఉన్నాయని వర్షంకు కొట్టుకు పోతున్నాయంటే అక్కడ పనులు ఏ మాత్రం నాణ్యతతో జరిగి ఉంటాయో అర్థం చేసుకోవచ్చునని అన్నారు.ప్రస్తుతం కొట్టుకోపోయిన పనులను మళ్లీ నాణ్యతతో చేయించాలని కోరారు.గత మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కారణంగా కొత్తగా నిర్మించిన మట్టి కట్ట కొట్టుకు పోవడమే గాక కుంగిపోతుంది.కొట్టుకోపోయిన మట్టి అంతా రోడ్డుకు అడ్డంగా చేరుతుందని ఆయన అన్నారు.



భారీ వర్షంకు కోతకు గురైన జీడీపీ మట్టి కట్ట